


విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 12-09-2021 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 03 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# వారంలో సమస్య పరిష్కరించాలి

## మైనార్టీ కుటుంబం సెల్ఫీ వీడియోపై సీఎం జగన్ స్పందన



అమరావతి: కడప జిల్లా దువ్వూరుకు చెందిన ఓ మైనార్టీ కుటుంబం సోషల్ మీడియాలో పెట్టిన సెల్ఫీ వీడియోపై సీఎం జగన్ స్పందించారు. కడప జిల్లా ఎస్పీ అన్బురాజన్‌తో మాట్లాడారు. ఎస్పీకి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. వారంలో సమస్య పరిష్కరించాలని ఎస్పీ, కలెక్టర్‌కు సీఎం ఆదేశించారు. మైదుకూరు గ్రామీణ సీఐ వ్యవహారంపై విచారణ జరిపి వారంలోగా చర్యలు తీసుకోవాలన్నారు. భూమికి సంబంధించి వారంలో కలెక్టర్ విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

**వీడియోపై రాత్రే స్పందించాం: ఎస్పీ**

అంతకముందు సెల్ఫీ వీడియో చూసి అక్బర్ బాషా కుటుంబాన్ని ఎస్పీ తన వద్దకు పిలిపించు కున్నారు. బాధిత కుటుంబం, కడప వైకాపా నాయకులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అక్బర్‌బాషా సెల్ఫీ వీడియోపై రాత్రి 11.20 గంటలకు స్పందించామన్నారు. వెంటనే బాధితుడి ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నట్లు వివరించారు. ఈ నెల 9న ఎస్పీ స్పందన కార్యాలయంలో అక్బర్ పిటిషన్ ఇచ్చారని తెలిపారు. "సీఐ వ్యవహారంపై విచారణకు అదనపు ఎస్పీ దేవప్రసాద్‌ను నియమించాం. సీఐ కొండారెడ్డిని 2 రోజుల పాటు విధుల నుంచి తప్పించాం. భూ సమస్య పరిష్కరించాలని సీఎంవో కూడా ఆదేశాలిచ్చింది" అని ఎస్పీ అన్బురాజన్

తరువాయి 2లో..

# రమ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంది

## రమ్య హత్య కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు

### హోంమంత్రి మేకతోటి సుచరిత



గుంటూరు: రమ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉందని హోంమంత్రి మేకతోటి సుచరిత అన్నారు. బీటెక్ విద్యార్థిని రమ్య కుటుంబానికి ఐదు సెంట్ల నివాస స్థలానికి సంబంధించిన పట్టాను శనివారం సుచరిత అందజేశారు. హోంమంత్రి వెంట ఎమ్మెల్యేలు మేరుగు నాగార్జున, ముస్తఫా, మద్దాలి గిరిధర్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుచరిత మాట్లాడుతూ, రమ్య కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారని, రమ్య సోదరి మౌనికకు డిగ్రీ పూర్తయ్యేంత వరకు ఆగకుండా వెంటనే ఉద్యోగం కల్పించాలని సీఎం ఆదేశించారన్నారు. రమ్య హత్య కేసు విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు

తరువాయి 2లో..

# భారతీయ విలువలే 9/11 వంటి దాడులకు పరిష్కారం

## ప్రధాని నరేంద్ర మోదీ




అహ్మదాబాద్: అమెరికాలోని ప్రపంచ వాణిజ్య సంస్థ భవంతులపై ఉగ్రదాడి జరిగి 20 ఏళ్లు అయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. 9/11 ఘటనను మాన వత్వంపై జరిగిన దాడిగా అభివర్ణిం చారు. మనుషుల్లో మానవతా విలువల్ని పెంపొందించడం ద్వారానే ఇలాంటి మారణహోమాల్ని అరికట్ట గలమని అభిప్రాయపడ్డారు. అహ్మదా బాద్‌లో నూతనంగా నిర్మించిన సర్దార్ ధామ్ భవన్‌ను శనివారం ప్రారంభిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 11వ తేదీకి ఉన్న ప్రాముఖ్యతను గుర్తుచేశారు. అలాగే కొన్నేళ్ల క్రితం ఇదే రోజున స్వామి వివేకానంద షికాగోలో ప్రసంగించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రసంగం ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. ఈ రోజున భారతీయ సంప్రదాయంలోని మానవతా విలువలను వివేకానందుడు ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ఆ విలువలే 9/11 వంటి దాడులకు పరిష్కారం చూపగలవన్నారు. ఈ విషయాన్ని యావత్ ప్రపంచం క్రమంగా గుర్తిస్తోందన్నారు. అలాగే తమిళ కవి సుబ్రహ్మ ణ్య భారతి 100వ వర్ధంతి నేపథ్యంలో బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఆయన పేరిట తమిళ భాషాధ్యయనంపై పీఠం ఏర్పాటు చేస్తామని మోదీ ఈ సందర్భంగా ప్రకటించారు.

# శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి అంతర్జాతీయ గుర్తింపు

*సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి ఐఎస్ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్) 9001:2015 సర్టిఫికెట్ లభించింది. ఆలయానికి చెందిన అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుని హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేష న్ సంస్థ ఈ గుర్తింపునిచ్చింది. ఈ సర్టిఫికెట్ ను రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ఈఓ సూర్యకళ అందుకున్నారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఉద్యోగుల నాణ్యమైన సేవలు పరిశుభ్రత పచ్చదనంలాంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ అవార్డునిచ్చారు.*

తరువాయి 8లో..



# సాయిధరమ్ తేజ్ త్వరగా కోలుకోవాలి : ఎంపీ విజయసాయిరెడ్డి

అమరావతి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువ హీరో సాయిధరమ్‌తేజ్ కోలుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. "యువ హీరో సాయిధరమ్ తేజ్ కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అపోలో ఆస్పత్రిలో ఆయన కోలుకుంటున్నారు. హెల్మెట్ ధరించడం సంతోషకరం. యువత బైక్‌పై వెళ్తున్నప్పుడు స్పీడ్ తగ్గించుకోవాలని" విజయసాయిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాయిధరమ్ తేజ్ త్వరగా కోలుకోవాలని సినీ ప్రముఖులు, రాజకీయ నేతలు ఆకాంక్షించారు. సినీ హీరోలు

తరువాయి 2లో..

# సాయిధరమ్ తేజ్ ఆరోగ్యం నిలకడగా ఉంది

## : అపోలో వైద్యులు





హైదరాబాద్: రోడ్డు ప్రమాదంలో మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడు సినీనటుడు సాయిధరమ్ తేజ్ గాయపడ్డారు. బైక్ రైడింగ్ అంటే ఆసక్తి చూపించే ఆయన శుక్రవారం రాత్రి స్పోర్ట్స్ బైక్ నడుపుతూ ఒక్కసారిగా బైక్ అదుపు తప్పి కిందపడిపోయారు. ప్రమాదంలో ఆయన కుడికంటిపై భాగంతో పాటు ఛాతీ భాగంలో గాయాలయ్యాయి. ప్రస్తుతం అపోలో ఆసు పత్రిలో చికిత్స పొందుతున్న సాయితేజ్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కాలర్ బోన్ విరిగిందని శరీరంలోని అంతర్గతంగా గాయాలేవీ లేవని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. ఆయన ఆరోగ్యపరిస్థితిపై ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగుతోందని మరో 48 గంటల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలని వివరించారు.

సైబరాబాద్ కమిషనరేట్ రాయదుర్గం పరిధి ఐకియా స్టోర్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. తీగల వంతెన వైపు నుంచి ఐకియా వైపు వెళ్తుండగా ప్రమాదం సంభవించింది. బైక్‌తో ఆయన కింద పడిపోవడాన్ని గమనించిన స్థానికులు 108 వాహనానికి, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. ప్రథమ చికిత్స అనంతరం అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ను పోలీసులు నటుడు సాయిధరమ్ తేజ్‌గా గుర్తించి మాదాపూర్‌లోని

తరువాయి 2లో..

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు శాఖాపరమైన పరీక్షలు.. నోటిఫికేషన్ జారీ

అమరావతి: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ప్రొబెషన్ పూర్తి కావొస్తుం డటం తో శాఖా పరమైన పరీక్షలకు ఏపీపీఎస్సీ సిద్ధ మైంది. ఈమేరకు ప్రత్యేక నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 28 నుంచి 30 వరకు 3 రోజుల పాటు సచివాలయ ఉద్యో గులకు శాఖాపరమైన పరీక్షలు నిర్వహించనున్నారు.

ఈనెల 13 నుంచి 17 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఈ నోటిఫికేషన్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఓటీపీఆర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సచివాలయ ఉద్యోగులకు సూచించింది. ఓటీపీఆర్ ద్వారా వచ్చే యూజర్ ఐడీతో ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు అవకాశం కల్పించినట్లు స్పష్టం చేసింది. మొత్తం 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తామని, అందులో 40 మార్కులు వస్తేనే ప్రొబెషనరీకి అర్హులుగా నిర్ధారించనున్నట్లు ఏపీపీఎస్సీ పేర్కొంది. మరోవైపు 2021 అక్టోబర్ 2వ తేదీ నాటికి గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటై రెండేళ్లు పూర్తి కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో 1.34 లక్షల మంది ఉద్యోగులకు ప్రొబెషన్ పూర్తి కావటంతో శాఖాపరమైన పరీక్షలను నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది.

# ఏపీలో కొత్తగా 1,145 కేసులు.. 17 మరణాలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 49,581 పరీక్షలు నిర్వహించగా.. 1,145 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 20,28,795 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 17 మంది బాధితులు ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 13,967కి చేరింది. నిన్న 1,090 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా కోలుకున్న వారి సంఖ్య 19,99,651కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 15,157 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,72,79,362 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది.

# బ్లడ్ డొనేషన్ క్యాంపులను వారంలో ప్రతీ మంగళవారం, శుక్రవారం జిల్లాలో ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : బ్లడ్ డొనేషన్ క్యాంపులను వారంలో ప్రతీ మంగళవారం, శుక్రవారం జిల్లాలో ఏర్పాటు చేయ వలసినదిగా జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున వైద్యా ధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వాతావరణ పరిస్థి తులలో వస్తున్న మార్పుల వలన డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ఇంకా రెండు, మూడు నెలలు పెరిగే అవకాశం ఉన్నందున ఆయా వ్యాధులను నియంత్రించడానికి పటిష్టమైన చర్యలను చేపట్టాలన్నారు. ప్యాండమిక్ సీజన్ వలన జిల్లాలో బ్లడ్ డొనేషన్ క్యాంపులను నిర్వహించలేకపోయినందున బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు తగ్గిపోయాయన్నారు. బ్లడ్ డొనేషన్ కు సంబంధించి అన్ని విధాల సహకారం అందిస్తామని కలెక్టరు తెలిపారు. కాబట్టి అత్యవసరంగా రక్తదాన కేంద్రాలను ఏర్పాటు చేయాలనన్నారు. డెంగ్యూ వ్యాధి నియంత్రణకుసంబంధించి ప్లేట్లెట్స్ అవసరమని, సింగిల్ బ్లడ్ డోనర్స్ ను గుర్తించి ప్లేట్లెట్స్ సేకరణ చేయాలన్నారు. రక్త దాతల లిస్టును దగ్గర పెట్టుకుని రక్తం అవసరమైన పరిస్థితులలో వారికి ఫ్నో చేసి రప్పించే ఏర్పాటు చేయాలన్నారు. రేర్ బ్లడ్ గ్రూపు, ముఖ్యంగా నెగిటివ్ బ్లడ్ గ్రూపు వారిని ప్రోత్సహించి ప్రత్యేకంగా ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసి రక్తం అవసరం ఏర్పడినప్పుడు దాతలు ముందుకు వచ్చే విధంగా గ్రూపులో మెసేజ్ పెట్టాలన్నారు. బ్లడ్ డొనేషన్ క్యాంపులు ఏరోజు పెడుతున్నది ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రవేటు ఆసుపత్రులు, స్వచ్ఛంధ సంస్థలు సేకరించిన రక్త నిధులలో 30 శాతం కె.జి.హెచ్ కు అందజేయాలన్నారు. సింగిల్ డోనార్స్ ఉంటే కె.జి.హెచ్ కు పంపించాలన్నారు. పాడేరులో రెడ్ క్రాస్ సొసైటి ఒక బ్లడ్ బ్యాంకును ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డా.సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 5 ప్రభుత్వ ఆసుపత్రులు, 5 స్వచ్ఛంధ సంస్థలు, 10 ప్రైవేటు ఆసుపత్రులలో బ్లడ్ బ్యాంకులు ఉన్నాయని తెలిపారు. విక్టోరియా, అనకాపల్లి, పాడేరు ఏరియా ఆసుపత్రులలో

తరువాయి 2లో..



# విద్యా విధానంలో కొత్త పుంతలు



శ్రీకాకుళం : రాష్ట్రంలోవిద్యా విధానంలో కొత్త పుంతలు తొక్కుతోందని రాష్ట్ర శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం తొగరం, కలివరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పీకర్ శని వారం పాల్గొన్నారు. తొగరం గ్రామంలో మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.18 లక్షల నిధులతో పనులు పూర్తి చేశారు. కలివరం గ్రామంలో మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.16.50 లక్షల నిధులతో పనులు పూర్తి చేసారు. సుమారు రూ. 22 లక్షల నిధులతో పనులు పూర్తి చేసిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూ స్వగ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. నేటికి 15 సంవత్సరాలు నుంచి గ్రామం అభివృద్ధికి నోచుకోలేదని, పల్లెల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకు వెళ్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేసారు. విద్యా విధానం చూస్తే కొత్త పుంతలు తొక్కుతోందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో ధనికులు చదువుతున్నారని, పేదవాడి చదువు అందని ద్రాక్షలా ఉందని అందుకే పేదవాడికి కార్పొరేట్ విద్యను అందించాలని ముఖ్య మంత్రి ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలు చదువు పేరు చెప్పి లక్షలు దోపిడీలు చేస్తున్నాయని ఆయన చెప్పారు. వాటిని నిలువరించడానికి ప్రభుత్వ విద్యాలయాలు కార్పోరేట్ కు దీటుగా తయారుచేసి ఇంగ్లీష్ విద్యా విధానం అమలు పరుస్తున్నారని ఆయన తెలిపారు. సంక్షేమ పథకాల క్యాలెండర్ను విడుదల చేసి అమలుపరుస్తున్న ధైర్యం ఉన్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అభివృద్ధి గురించి చర్చకు రావాలని స్పీకర్ తమ్మినేని అన్నారు. ఈ కార్యక్రమంలో తొగరాం సర్పంచ్ వాణి సీతారం., తమ్మినేని చిరంజీవి నాగ్, స్థానిక నాయకులు తమ్మినేని శ్రీరామమూర్తి, బెండి గోవిందరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్, అధికారులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

## సాయిధరమ్ తేజ్ ఆరోగ్యం నిలకడగా ఉంది

మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న జనసేన అధినేత, ప్రముఖ నటుడు పవన్‌కల్యాణ్, సినీ దర్శకుడు త్రివిక్రమ్, అల్లు అరవింద్, సందీప్ కిషన్ తదితరులు ఆసుపత్రికి తరలివచ్చారు. వైద్యులతో మాట్లాడి సాయిధరమ్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం అపోలో ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదంలో గాయపడిన సాయిధరమ్ తేజ్ క్రమంగా కోలుకుంటున్నారని సినీ నిర్మాత అల్లు అరవింద్ తెలిపారు. రోడ్డు ప్రమాదంలో సాయితేజ్‌కు స్వల్పంగా గాయాలయ్యాయని, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అభిమానులు ఆందోళన చెందాల్సిన పనిలేదని మెగాస్టార్ చిరంజీవి వెల్లడించారు. ప్రమాద ఘటనపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.

## సాయిధరమ్ తేజ్ త్వరగా కోలుకోవాలి : ఎంపీ విజయసాయిరెడ్డి

జూనియర్ ఎన్టీఆర్, రవితేజ, నటులు, నిర్మాతలు, డైరెక్టర్లు, ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్.. సాయిధరమ్ తేజ్ త్వరగా కోలుకోవాలంటూ ట్వీట్లు చేశారు. సాయిధరమ్ తేజ్ త్వరగా కోలుకోవాలంటూ తెలంగాణ కాంగ్రెస్ నేత, ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ట్వీట్ చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించారు.

**బ్లడ్ డొనేషన్ క్యాంపులను వారంలో ప్రతీ మంగళవారం, శుక్రవారం జిల్లాలో ఏర్పాటు చేయలి**

కాంపోనెంట్ సెపరేషన్ యూనిట్లు లేవని, సంబంధిత టెక్నికల్ సిబ్బంది కూడా తక్కువగా ఉన్నారని తెలిపారు. అందుకు కలెక్టరు స్పందిస్తూ తగు ఏర్పాట్లు చేస్తామన్నారు. బ్లడ్ స్టోరేజి యూనిట్లు నర్సీపట్నం, చింతపల్లి, చోడవరం, అరకు, కోటపాడు, నక్కపల్లి , అగనంపూడి లలో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఎ.ఎం.సి. ప్రిన్సిపాల్ డా.సుధాకర్, కె.జి.హెచ్ బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డా.శ్యామల, డిఎల్ఒ డా.సత్యవాణి,ఎ.ఎస్.రాజా, ఎన్.టి.ఆర్, రోటరీ, లయన్స్, రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకుల ప్రతినిధులు, నగరంలో గల పది ప్రవేటు ఆసుపత్రుల బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు హాజరయ్యారు.

## వారంలో సమస్య పరిష్కరించాలి

తెలిపారు.

**వారంలో సమస్య పరిష్కరిస్తామన్నారు: అక్బర్**

వారం రోజుల్లో తమ సమస్య పరిష్కరిస్తామని ఎస్పీ అన్బురాజన్ హామీ ఇచ్చారని అక్బర్ బాషా తెలిపారు. కడపలో ఎస్పీని కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఐ కొండారెడ్డి తీరుతో తమకు తీవ్ర ఆవేదన మిగిలిందన్నారు. సీఎం కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు ఎస్పీ తెలిపారని అక్బర్ చెప్పారు.

## రమ్య కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంది

చేస్తామని మంత్రి తెలిపారు. అందరూ దిశ యాప్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. పాలడుగు ఘటనలో పోలీసు విచారణ జరుగుతుందని నిందితులను పట్టుకోగానే మీడియా ముందు పోలీసులు ప్రవేశపెడతారన్నారు. విచారణ దశలో పూర్తి వివరాలను వెల్లడిస్తే నిందితులు తప్పించుకునే అవకాశం ఉందని, ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరుగుతోందని మంత్రి సుచరిత వెల్లడించారు.

## నూతన పన్నుల అమలుకు విస్తృత సర్వే



మధురవాడ : జీవీఎంసీ పరిధిలో నూతనంగా ప్రవేశపెట్టిన వివిధ పన్నుల వసూళ్లపై అధికారులు కసరత్తు ప్రారంభించారు. మహా విశాఖ జోన్ 2 పరిధి 6 వార్డు అవంతి ఫంక్షన్ హాల్ లో శనివారం వార్డు సచివాలయ సిబ్బందితో అధికారులు ఈ మేరకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జోన్2 పరిధిలో ఇప్పటికే ప్రతి ఇంటికి సంబంధిత యజమాని ఆధార్ నెంబర్ను జతచేసే ప్రక్రియ 40 శాతం మేర పూర్తయిందని, మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో మ్యాపింగ్ మరియు అనుసంధాన ప్రక్రియను పూర్తి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ నల్లనయ్య, జోనల్ కమిషనర్ బి.రాము, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ని కలిసిన బర్కత్ అలీ...



విశాఖపట్నం : ఇటివలే రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గా నియమితులైన షబ్నం ఆఫ్రోజ్ ని జీవీఎంసీ 53 వ వార్డు కార్పొరేటర్ బర్కత్ అలీ శనివారం ఆమే నివాశం వద్ద మర్యాద పుర్వకంగా కలిశారు . ఈమేరకు ఆమేకు శాలువా తో సత్కరించి పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేసారు . ఆయన వెంట వైసీపీ నగర సంయుక్త కార్యదర్శి నాజిమ్ అబ్బాస్ తదితరులు వున్నారు.

## శరవేగంగా విద్యుత్ మరమ్మతు పనులు



మధురవాడ : గత కొంత కాలంగా విద్యుత్ సమస్యల తో సతమతమవుతున్న ఆర్ హెచ్ కాలనీ ప్రజలకు ఎట్టకేలకు ఊరట కలిగింది, మంత్రి అవంతి ఆదేశాల మేరకు శనివారం మహా విశాఖ 6 వార్డు పరిధి పీఎం పాలెం లో గల ఆర్ హెచ్ కాలనీ లో జోన్ 3 డిఈ సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్ కుమార్ పర్యవేక్షణలో కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి సిబ్బందితో కలిసి మరమ్మతు పనులు పూర్తి చేశారు. గత కొంత కాలంగా %ు% లైన్ లో సమస్యలు తలెత్తడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకురావడంతో హుటాహుటిన ఈ మరమ్మతు పనులు పూర్తి చేశామని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో లైన్ మెన్ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదీ కా అమృత మహోత్సవ్




శ్రీకాకుళం : జిల్లాలో ఆజాదీ కా అమృత్ మహోత్సవం ఫ్రీడం రన్ ఘనంగా జరిగింది. శనివారం ఉదయం అరసవిల్లి కూడలి నుండి ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంను పోలీస్ పోలీసు పిర్యాదుల అధారిటీ సభ్యులు పి. రజనీకాంతరావు ప్రారంభించారు. యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రజనీకాంతరావు మాట్లాడు తూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల జరుపుకుంటున్న సందర్భంగా మహోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎందరో మహానుభావులు అసువులు బాసి స్వాతంత్రాన్ని సాధించి స్వేచ్ఛ జీవితాలను ప్రజలు గడుపుటకు కారకుల య్యారని పేర్కొన్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగం కావాలని ఆయన చెప్పారు. అభివృద్ధి పై అవగాహన పెంచుకుని మహోన్నత దేశంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా సమన్వయ అధికారి జి.మహేశ్వరరావు మాట్లాడుతూ...

దేశంలో 744 జిల్లాల్లో అమృత మహోత్సవం ర్యాలీలు నిర్వహించుటకు అనుమతించటం జరిగిందని, అందులో శ్రీకాకుళం జిల్లా ఒకటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.వి.ఎస్.వి జమదగ్ని, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. రామారావు, నెహ్రూ యువ కేంద్ర పరిపాలన అధికారి డి. శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థలు, యువత పాల్గొన్నారు.

## టవర్ - సి అపార్టుమెంట్‌లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

- కుంకుమ, గరికలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు
- సత్య సాయి భజన బృందం తో గణేష్ నామ సంకీర్తనతో మారుమ్రోగిన అపార్టుమెంట్ ప్రాంతం
- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆహుతులను అలరించిన చిరంజీవి తన్మయి నృత్య ప్రదర్శన
- సిద్ధి వినాయక చిత్రలేఖన పోటీలు.. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ





సీతమ్మధార : వినాయక ఉత్సవాల్లో భాగంగా గ్రేటర్ విశాఖ 14వ వార్డు నక్కవానిపాలెం టవర్ - సి అపార్ట్మెంట్లో విజయ వినాయక ఉత్సవాలు కరోనా జాగ్రత్తలు పాటిస్తూ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఉదయం నుంచి విఘ్నేశ్వరునికి పలు అభిషేకాలు నిర్వహించి మహిళలు కుంకుమ పూజ, గరిక పూజ నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక గాయకురాలు శారద పలు భక్తి గీతాలు ఆలపించారు. శ్రీ సత్య సాయి భజన బృందం తో ఆలపించిన విజయ వినాయక భక్తి గీతాలు శ్రోతలను వీనుల విందు కలిగించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అపార్ట్ మెంట్ లో ఉన్న చిన్నారులచే గణేశుని చిత్రలేఖన పోటీలు నిర్వహించమని నిర్వాహకులు తెలియజేశారు.







# వీఎంఆర్‌డిఎ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## వైసీపీ భీమిలి యువజన విభాగం, విద్యార్థి విభాగం నాయుకులు



భీమునిపట్నం : విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, వీఎంఆర్‌డిఎ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల జన్మదిన సందర్భంగా వైసీపీ భీమిలి యువజన విభాగం అధ్యక్షులు భింగి హరి కిరణ్ రెడ్డి విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి ఆర్ ప్రభాకర్ నాయుడు, మత్స్యకార నాయకులు వాసుపల్లి జానకి రామ్, యువ జన విభాగ నాయకులు కొంకి వెంకటేష్‌లు అక్కరమాని విజయ నిర్మల కు పుష్పగుచ్ఛం అందజేసీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంబేద్కర్ పేరుతో స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## అంబేద్కర్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోరు సాంబయ్య



విశాఖపట్నం : అంబేద్కర్ పేరును అడ్డం పెట్టుకుని స్థలాన్ని ఆక్రమించిన పెందుర్తి ఈశ్వరరావు, ఎమ్.లక్ష్మి లపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోరు సాంబయ్య డిమాండ్ చేశారు. విశాఖపట్నం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు విశాఖపట్నం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చిన ముషిడివాడలో ఏర్పాటుచేసిన లేఔట్ లో చందక సాయి కృష్ణ 2004 మే నెల 19 వ తేదీన అప్పటి వుడా సెక్రటరీ టీ. విజయ భారతి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.సర్వే నెంబరు 164 లో 266.67 చదరపు గజాల స్థలాన్ని1,92,007 రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు. అంబేద్కర్ వాదులుగా చెప్పుకు తిరిగే కొంతమంది వ్యక్తులు ముఖ్యంగా పెందుర్తి ఈశ్వర రావు, ఎమ్.లక్ష్మి తదితర వ్యక్తులు సదరు స్థలంలో అక్రమంగా ప్రవేశించి ఎటువంటి అనుమతులు లేకుండా అంబేద్కర్ విగ్రహాన్ని స్థాపించి, బోర్ వెల్ తవ్వించారని ఆరోపించారు.పోలిసు,రెవిన్యూ అధికారులకు ఈ విషయమై పిర్యాదుచేసినా స్పందించలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి అక్రమణదారులపై చర్యలు తీసుకుని సదరు స్థలాన్ని బాధితునికి అప్పగించాలని కోరారు. చర్యలు తీసుకోకపోతే అంబెద్కర్ పోరాట సమితి ద్వారా సదరు స్థలంలో అన్యాయంగా ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి వేరొక ప్రాంతంలో ఏర్పాటుచేస్తామని తెలిపారు. చర్యలు తీసుకునేంతవరకు ధర్నాలు,ఆందోళనలు చేపడతామని తెలిపారు. అంబేద్కర్ పేరుచెప్పుకుని ఆ మహానుభావుని ప్రతిష్ట దిగజారుస్తున్న పెందుర్తి ఈశ్వరరావు,ఎమ్.లక్ష్మి లకు తగిన బుద్ధి చెబుతామని సాంబయ్య హెచ్చరించారు.

ఈ సమావేశంలో ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ, బీ.ఎస్.పీ.నాయకుడు బోను రమణ, దళిత నాయకులు డీ.రామా రావు, డీ.శ్రీరామ మూర్తి, జి.రామూర్తి, ఎమ్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి



అచ్యుతాపురం: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాధమిక ఆరోగ్య వైద్యాధికారిణి బి.అలేఖ్య ప్రజలకు సూచించారు. శనివారం మోసయ్యపేట పుర ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలన్నారు. అలాగే దోమలు పెరగకుండా ఫ్రిజ్, రుబ్బురోళ్ళు, పూల కుండీలు, టైర్లు ఇలా నీటి నిల్లవలు ఎక్కడున్నా వాటిని శుభ్రం చేసుకోవాలన్నారు. గ్రామంలో చిన్న చిన్న వైద్య సమస్యలు ఉన్న వారికి మాత్రలు అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచదార్ల రాజు, కొమ్మోజు ఈశ్వర్రావు, ఇఒపిఆర్‌డి, పి.ఎరుకునాయుడు, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎమ్‌లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రోడ్లు బాగుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ బూడి





దేవరాపల్లి : శ్రమదానంతో తమ రోడ్లు తామే బాగు చేసుకోవాలంటూ ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు పిలుపునివ్వడంతో తన స్వగ్రామమైన తారువా గ్రామం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు రోడ్డెక్కారు. ప్రతి ఒక్కరూ పలుగు, పార, కత్తి చేత పట్టుకొని సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా ఉన్న తప్పులను శుభ్రపరిచి రహదారులను బాగు పరిచారు. బూడి ముత్యాల నాయుడు స్థానిక ప్రజలతో మమేకమై తారువా గ్రామము నుంచి పెదనందిపల్లి కల్లల్లు వరకు రోడ్డును శుభ్రపరిచారు.

ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మిగతా గ్రామాల ప్రజలు ఇలా శ్రమదానం తో రోడ్డును బాగు పరిస్తే అందరికీ ఆదర్శంగా నిలుస్తారు అని పలువురు అభిప్రాయపడుతున్నారు.



# డ్రైఫ్రూట్స్‌తో కిరాణా వినాయకుడు

పాడేరురూరల్ : పాడేరు ఉపసర్పంచ్, కిరాణా వ్యాపారైన బూరెడ్డి రామునాయుడు రూ. 35వేలతో వినూత్నంగా కిరాణా వినాయకుని విగ్రహాన్ని తయారు చేయించారు. ఈ విగ్రహాన్ని సామలు, రాగులు, ధాన్యం, పప్పు దినుసులు, జీడిపప్పు, బాదంపప్పు, కిస్మిస్, ఎండుద్రాక్ష, యాలు కలు, లవంగా, దాచనచక్క తదితర మసాలా దినుసులు వినియోగించి తయారు చేయించారు. నవరాత్రులు పూజలను చేయిస్తామని రామునాయుడు తెలిపారు.

# అప్పన్న ను దర్శించుకున్న మంత్రి అవంతి శ్రీనివాసరావు



సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామిని రాష్ట్ర పర్యా టక శాఖ మాత్యులు అవంతి శ్రీనివాసరావు శనివారం దర్శించు కున్నారు. సింహగిరి చేరుకున్న వీరికిఆలయ అధికారులు వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలుకగా స్వామివారి దర్శనానంతరం కప్ప స్తంభం వద్ద ఆలింగనం చేసుకున్నారు. ఈవో సూర్యకళ మంత్రికి ప్రసాదం అందజేశారు. అనంతరం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామికి అంతర్జాతీయ గుర్తింపు పొందిన సర్టిఫికేట్ ఈవో సూర్య కళ కు అందించారు. అవంతి మాట్లాడుతూ సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి అంతర్జాతీయంగా ఆలయం గుర్తింపు పొందిందని ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. ప్రసాద్ స్కీమ్ ద్వారా దేవ స్థానానికి సుమారుగా 53 కోట్లు నిధులు కేటాయించారని అంత ర్జాతీయ దేవస్థానం గుర్తింపు పొంద డానికి శ్రమించిన దేవస్థానం అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సు లతో త్వరలోనే పంచ గ్రామాల్లో భూ సమస్యను పరిష్కరిస్తానని మంత్రి తెలిపారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో రన్ ఫర్ యువ కార్యక్రమం




పాడేరు : పాడేరులో బీజేవైఎం ఆధ్వర్యంలో రన్ ఫర్ యువ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అంబేద్కర్ జంక్షన్ నుంచి తలరిసింగి జంక్షన్ వరకు భారత్ మాతాకీ జై వందేమాతరం నందా నందా వివేకానంద అంటూ నినాదాలు చేస్తూ బిజెవైఎం నాయకులు మరియు యువకులు బిజెపి నాయకులు రెండు కిలో మీటర్ల పరుగు పందెం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు లకే భాస్కర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. గోపాల పాత్రుడు మాట్లాడుతూ చికాగో సర్వమత సమ్మేళనంలో స్వామి వివేకానందభారతీయ సనాతన ధర్మం గురించి ఉపన్యాసం ఇచ్చి నేటికి 128 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా భారతీయ జనతా యువమోర్చా దేశవ్యాప్తంగా రన్ ఫర్ యువర్ అనే కార్యక్రమాన్ని వినూత్న రీతిలో నిర్వహించడం కోసం పిలుపు నిచ్చారు అని తెలిపారు, ఆ సందర్భంగా ఈ రోజు పాడేరు లో రన్ ఫర్ యువ కార్య క్రమం దిగ్వి జయం గా నిర్వ హించామన్నరు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం నేటి యువత అందరూ కూడా దేశం కోసం ధర్మం కోసం పనిచేసే విధంగా స్వామి వివేకానంద వారిని ఆదర్శంగా తీసుకొనిముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, మన హిందూ ధర్మాన్ని కాపాడు కోవాలి అని కోరారు.

ఈ కార్యక్రమంలో...

బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పాంగి మత్స్య కొండబాబు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మూడే సతీష్ కుమార్ బీజేవైఎం జిల్లాకార్యవర్గ సభ్యులు ఎం.వాసు మాధవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా. ఉమా మహేష్, గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూడ కృష్ణా రావు, సెంట్రల్ సెన్సర్ బోర్డు మెంబర్ సల్ల రామకృష్ణ, బీజేపీ సీనియర్ నాయకులు కురుస రాజారావు, బీజేవైఎం మండల అధ్యక్షులు సాంభే బాబు రావు, గొల్లోరి క్రిష్ణ మరియు పలువురు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్డు ప్రజలకు తాను అందించిన సేవల కారణంగానే తనకు గుర్తింపు లభించింది

## - జివియంసి 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : వార్డు ప్రజల కు తాను అందించిన సేవల కారణంగానే తనకు గుర్తింపు లభించిందని జీవీఎంసీ 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు అన్నారు. శనివారం విల్లూరి జన్మదిసం సందర్భంగా అనేక మంది వార్డు ప్రజలు, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు ఆయనను శుభా కాంక్షలతో ముంచెత్తారు. వార్డులో ఉన్న పలు దేవాల యాలను సందర్శించి దైవ దర్శనం చేసుకున్న విల్లూరిని అర్చక స్వాములు వేదాశీర్వా దాలతో దీవించారు. అనంతరం వార్డులో పలు చోట్ల అభిమానులు ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు ఉదయం అల్పాహారం, పళ్ళు, మధ్యాహ్నం ఆహార పొట్లాలు, రొట్టెలు, దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. వార్డు లో ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో పలువురు అభిమానులు స్వచందంగా పాల్గొని రక్తదానం చేసారు.ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ ప్రజల నుంచి ఇంతటి అభిమానం ఊహించలేదన్నారు. కులమతా లకు అతీతంగా పేద, బడుగు, బలహీనవర్గాల కు సేవ చేయడమే తన ధ్యేయమని విల్లూరి వినమ్రంగా చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీరాభిమానిగా పేదల అవసరాలు, కష్టాలు తనకు బాగా తెలుసన్నారు. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి సలహాలు, ఆదేశాల మేరకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారిస్తానన్నారు.తనకు ఎంతో ఆప్యా యంగా, అభిమానంతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ విల్లూరి కృతజ్ఞతలు తెలిపారు.

# బిఎస్‌పి మాడుగుల అసెంబ్లీ నూతన అధ్యక్షులుగా పరవాడ

దేవరాపల్లి : మండల కేంద్రంలో స్థానిక రైవాడ అతిధి గ్రహం ఆవరణలో శుక్రవారం బహజన సమాజ్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు బోను కృష్ణ స్థానిక విలేకరుల సమావేశం మాట్లాడుతూ రానున్న కాలంలో బహుజన సమాజ్ పార్టీ గ్రామ, గ్రామాల్లో పూర్తిస్థాయిలో బలోపేతం కావాలని అందుకు సమర్థవంతమైన నాయకులు కావాలని ముఖ్య ఉద్దేశంతో మాడుగుల నియోజక వర్గం నూతన అధ్యక్షులుగా దేవరాపల్లి మండలం, సీతమ్మపేట గ్రామానికి చెందిన పరవాడ అప్పారావుని నియమిస్తూ అయన కు జిల్లా అధ్యక్షులు బోను కృష్ణ చేతులు మీదగా బహుజన సమాజ్ పార్టీ కండువా వేసి ఈ రోజునుండి మాడుగుల నియోజకవర్గం అధ్యక్షులుగా పార్టీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషిచేయాలని పార్టీ సిద్ధాంతాలుని తూచి తప్పకుండా పాటించాలని పత్రిక సమావేశంలో అయన తెలిపారు. అనంతరం అయన దేవరాపల్లి మండలం, రైవాడ గ్రామానికి చెందిన గురె చిన్నారావును బహుజన సమాజ్పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆయనను ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో....

జిల్లా ఉపాధ్యక్షులు గుదే ముత్యాల రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర రమణ, గొల్ల రామమూర్తి, బోను అచ్చుత రమణ, కాకర క్రాంతికుమార్,దివాకల గంగరాజు తదితర నాయుకులు పాల్గొన్నారు.

# వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో చండీ హెూమము ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను చిట్టెం.నగేష్, కూచిభట్ల ప్రసాద్,కంచిభొట్ల.సాయి మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ పెండ్యాల.భాస్కరరావు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది,భక్తులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఏ రకంగా చూసినా మేలైనదే

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణం లో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన వారికి సైకిల్‌తో అనుబంధం ఉంటుంది. నేను పెరిగిన ఒడిశాలోని రూర్కెలా అలాంటి అనుభూతిని ఇచ్చేదే. దాదాపు నలభయేండ్ల కిందటి ఆ జ్ఞాపకాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. వానలో కాళ్లు దిగబడే బురద ప్రాంతాల్లో సైక్లింగ్ నాకిప్పటికీ గుర్తొస్తుంటుంది. సైకిల్‌పై నా తొలి దీర్ఘ ప్రయాణం ఒక పిక్నిక్ కోసం మిత్ర బృందంతో కలిసి 35 కిలోమీటర్లు వెళ్లడం. మా కాలేజీకి కూడా 15 కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్ళేవాళ్ళం.

హైదరాబాద్‌లో సెటిలైన తరువాత పరిసరాల్లోని శామీర్‌పేట, ఫాక్స్ సాగర్, తుర్కపల్లి చెరువు, ఘట్‌కేసర్, నర్సాపూర్, లాల్‌గడి మలక్‌పేట తదితర ప్రాంతాల్లో సైకిల్‌పై పర్యటించడం మరిచిపోలేని గొప్ప అనుభూతి. నేను నా ఇంగ్లిష్ కవితల తొలి పుస్తకాన్ని (మూవింగ్ ఆన్..) తెచ్చినప్పుడు మూడునెలలపాటు ఆ ప్రదేశాలన్నింటినీ కలియదిరిగాను. అక్కడి పచ్చదనం మనిషిలోని భావుకుడిని తట్టిలేపేది.

ఈ కొవిడ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నాకు మళ్ళీ సైక్లింగ్ కోరిక చెలరేగింది. లాల్‌గడి మలక్‌పేట పరిసరాల్లో తిరిగాను. ప్రణాళిక లేని, వేగవంతమైన నగరీకరణ తెచ్చిన దుష్ఫలితాలు నన్ను దిగ్భ్రాంతికి గురిచేశాయి. గ్రామాలు కూడా నగరాల వలెనే గందరగోళంగా మారిపోతున్నాయనిపించింది. సైకిళ్ల వల్ల గ్రామాలకు మళ్ళా పల్లెదనం తేవచ్చా అనే ఆలోచన కూడా కలుగుతున్నది. ఇది బంగారు తెలంగాణ సాధనకు దోహదపడుతుందా అనే ఆలోచన కూడా కలుగుతున్నది.

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణంలో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

ఆఫీసుకు వెళ్ళడానికైనా, సంతోషం కోసమైనా పల్లెల్లో ఉన్నవారు సైకిళ్ళపై వెళ్ళే అవకాశం ఎందుకు ఉండకూడదు! ప్రతి ఊరిలో జనాభాకు అనుగుణంగా గ్రామ పంచాయితీకి కొన్ని సైకిళ్ళు కేటాయించాలి. వీటిని అందరూ వాడుకోవాలె. పొలం దగ్గరికి, బడికి పోయేవారు ఈ సైకిళ్ళను వాడుకోవచ్చు. సైకిళ్ళను మాత్రమే అనుమతించే ఆదర్శ గ్రామాలను తయారు చేసుకోవచ్చు. దీనివల్ల ఎన్నో లాభాలున్నాయి. రోడ్డు ప్రమాదాలుండవు. కాలుష్యం తగ్గుతుంది. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అసలే ఉండవు.

ఇదే వ్యూహాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి చిన్న, మధ్యస్థాయి పట్టణాలలో అమలు చేయవచ్చు. సైకిల్‌పై వెళ్ళడాన్ని ఒక ప్రశాంతమైన ప్రయాణంగా, ఫ్యాషన్‌గా మార్చాలి. తెలంగాణలోని పలు చిన్న మధ్యతరహా పట్టణాలలో మంచి రహదారులున్నాయి. కానీ ఇవి మెల్లగా ట్రాఫిక్ జామ్ వంటి గందరగోళంలోకి జారుకుంటున్నాయి. కాలేజీలు, పాఠశాలల చుట్టూరా ఉండే కొన్ని కాలనీలను సైక్లింగ్ జోన్స్‌గా ప్రకటించుకుంటే ఉపయోగం.

సైకిల్ ఎంత ఉపయోగకరమనేది పాశ్చాత్య దేశాలను గమనిస్తే అర్థమవుతుంది. డచ్ ప్రభుత్వం ఏటా 595 మిలియన్ యూరోలను సైక్లింగ్ కోసం ఖర్చు చేస్తున్నది. అంటే ప్రతి పౌరుడికి సగటున 35 యూరోలు వెచ్చిస్తున్నది. దీనివల్ల ఒక పౌరుడు సగటున ఏటా 912 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తున్నాడు. దీనివల్ల వైద్యం కోసం చేసే ఖర్చు 19 బిలియన్లు మిగులుతున్నవి. ఇది జీడీపీలో 3 శాతం. తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రం కూడా సైకిల్ సంస్కృతిని పెంపొందిస్తే బాగుంటుంది.

నెదర్లాండ్స్‌లో సగానికి పైగా జనాభా సైకిళ్ళపై ప్రయాణిస్తారు. బెల్జియం, జర్మనీ, నార్వే, ఇంగ్లాండ్, స్వీడన్ తదితర దేశాలలో కూడా సైకిల్ ప్రాముఖ్యం కనిపిస్తుంది. భారత్ ఎప్పుడూ పోల్చుకునే చైనాలో కూడా సైకిల్ పోకడ ఉన్నది. ప్రపంచంలోకెల్లా ఎక్కువ సైకిళ్ళు ఉన్నది షాంఘైలోనే. కార్లకన్నా సైకిళ్ళ సంఖ్యే ఎక్కువ ఉంటుందంటే ఆశ్చర్యపోవలసిందేమీ లేదు. తెలంగాణ నుంచి ఒక అధికార బృందం ఈ దేశాలకు వెళ్ళి సైకిల్ ప్రయాణం కోసం ఏయే సౌకర్యాలు కల్పించాలి, దాని వల్ల ఎటువంటి సత్ఫలితాలు ఉన్నాయనేది అధ్యయనం చేయాలి.

ప్రపంచవ్యాప్త పోకడ నేపథ్యంలో సైకిల్ వ్యాపారం వృద్ధి చెందుతున్నది. ఈ రంగంలో తెలంగాణ ముందడుగు వేయవచ్చు. పలు సైకిల్ కంపెనీలు పదిహేను నుంచి ఇరవై శాతం మేర ధరలు పెంచాయి. సైక్లిస్టుల వస్తువులకు ఎంతో డిమాండ్ ఉన్నది.

## పోలీసులే దౌర్జన్యానికి దిగితే సామాన్యులకు దిక్కెవరు? : చంద్రబాబు



అమరావతి: ఏపీలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోజుకో దుర్మార్గపు వార్త వినాల్సి వస్తోందని తెదేపా అధినేత చంద్రబాబు ఆరోపించారు. జగన్ బంధువు తిరుపాల్‌రెడ్డి అక్బర్ బాషా భూమి కబ్జా చేసినట్లు తెలిసిందన్నారు. కడప జిల్లా దువ్వూరుకు చెందిన ఓ మైనార్టీ కుటుంబం తమ భూమిని వైకాపా నేతలు ఆక్రమించారని సెల్ఫీ వీడియో తీసుకొని.. ఆత్మహత్య చేసుకుంటామని ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆయన స్పందించారు.

"కొంతమంది పోలీసులు విధులు పక్కనబెడుతున్నారు. సివిల్ పంచాయతీల్లో పోలీసులు తలదూర్చడం మామూలైంది. ఎన్‌కౌంటర్ చేస్తానని బాధితుడిని బెదిరించడం దారుణం. పోలీసులే దౌర్జన్యానికి దిగితే సామాన్యుడికి దిక్కెవరు గతంలో నంద్యాలలో సలీం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. అక్బర్ కుటుంబం కూడా తమకు అదే మార్గంలో దిక్కంటోంది. తెదేపా అండగా ఉంటుంది. అక్బర్ బాషా ధైర్యంగా ఉండండి. ప్రభుత్వం వెంటనే అక్బర్ బాషా కుటుంబానికి న్యాయం చేయాలి. బాధ్యులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని చంద్రబాబు డిమాండ్ చేశారు.

**కబ్జాలపై పోరాడితే చిత్రహింసలు పెడుతున్నారు : లోకేశ్**

"పోలీస్ వ్యవస్థను జగన్ ఫ్యాక్షన్ సైన్యంగా మార్చుకుంటున్నారు. నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించారు. ఇప్పుడు అక్బర్ బాషా ఉసురు పోసుకోవద్దు. జగన్ బంధువులు, పార్టీ నేతలకు అధికారమే ఆయుధం, చట్టమే చుట్టం. కన్నుబడితే కబ్జా, ఆశపడితే ఆక్రమణ, ఇదేంటని నిలదీస్తే నిర్బంధం. కబ్జాలపై పోరాడితే పోలీసులు చిత్రహింసలు పెడుతున్నారు. ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరిస్తారా?" అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ప్రశ్నించారు.

## ఈనెల 14 న జాబ్ మేళా ...



కంచరపాలెం : ఈనెల 14 న జాబ్ మేళా ఐటిఐ కూడలి వద్ద నున్న జిల్లా ఉపాధి కార్యలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి (క్లరికల్) సుబ్బిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈమేరకు మాధవధర లోని ఐ ఫ్యూచర్ గ్లోబిస్టిక్ లిమిటెడ్ సంస్థ నందు మెకానికల్ , సేల్స్ మేనేజర్ , సేల్స్ ఎగ్జిక్యూటియు , మార్కెటింగ్ మేనేజర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటియు , సెక్యూరిటీ గార్స్ కు సంబంధించి ఐటీఐ ఉతీర్ణత సాదించిన అభ్యర్థులు అలాగే ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్వులన్నారు . అదే విదంగా అన్ స్కిల్డ్ వర్క కు సంబందించి ఉద్యోగాలకు సంబందించి 9 , 10 పాసైన అభ్యర్థులు అర్వులన్నారు . ఆసక్తి గల అభ్యర్థులు 14 వ తేదిన జరగనున్న ఉద్యోగ మేళాకు దృవ పత్రాలతో హజరు కావలని సూచించారు. పర్మజల్ సంస్థలో ఆఫీసర్స్ , ఎగ్జిక్యూటివ్ ఉద్యగాలకు సంబందించి పరవాడ పర్మజల్ సంస్థలో ఆఫీసర్స్ , ఎగ్జిక్యూటివ్ ఉద్యగాలకు సంబందించి ఈనెల 14 న జాబ్ మేళా నిర్వహిస్తునట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ( క్లరికల్ ) సుబ్బిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేసారు .

డిప్లొమా కెమికల్ , బి.టెక్ కెమికల్ పూర్తి చేసిన అభ్యర్థులు అర్వులన్నారు . అసక్తి గల అభ్యర్థులు ఈనెల 14 వ తేథి మంగళ వారం కంచరపాలెం ఐ .టి .ఐ కూడలి వద్ద నున్న జిల్లా ఉపాధి కార్యలయంలో ఉదయం 10 గంటల సమయంలో నిర్వహించనున్న జాబ్ మేళా అన్ని దృవ పత్రాలతో హాజరు కావలని సూచించారు .

## వర్షాకాల వ్యాధుల పై అవగహన ర్యాలీ



మధురవాడ : మహా విశాఖ 7 వార్డు శ్యామ్ నగర్, టైలర్స్ కోలనీలలో శనివారం సీజనల్ వ్యాదులైన డెంగ్యూ, మలేరియా, చికిన్ గునియా తదితర వ్యాధులు పై వార్డు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగహన కార్యక్రమం నిర్వహించారు, విష జ్వరాలు ప్రబలడాని దోమలే కారణమని, కరోనా కంటే డెంగ్యూ మరింత ప్రమాదకరమని పరిశుభ్రతే దోమల నియంత్రణకు ఏకైక మార్గమని వివరించి అందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై స్థానిక కాలానిలలో అవగహనకల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, వార్డు మలేరియా సూపర్వైజర్ బేబీ రాణి, సిబ్బందితోపాటు, సచివాలయం సిబ్బంది సిఓ, ఆర్పిలు, వాలంటీర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### జీవితం – ఒక గమ్యం

జీవితం ఒక గమ్యం రా...
నడచిన కొలచి యెక్కువరా...
పరుగులు దీసే పయనంరా...
వెళ్ళిన కొలది యెంతోరా...

అడవులలో మానవులున్నా...
కొండల్లో నివసిస్తున్నా...
కాలం మానవ జీవనరా...
నడవడి మానవధర్మమురా...

బతికుంటే బలుసాకన్నారు పెద్దలు
అలగనీ...
లక్ష్య సాధన కాదంటామా?
కడలి ప్రయాణం మానేస్తామా?
గాలివోడలు వద్దంటామా?
శత్రువు నెదిరిస్తాము సరిహద్దుల్లో...

మనిషికి నడుపును జ్ఞానం రా...
మానవా.... నీ... మహనియ్యతినీ...
ఆరోగ్యం మనిషికిరా...
ముసలితనం కాదురా...
మహాభాగ్యంగా...
మోయుమురా...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం


మాసం : భాద్రపదం; తిథి : షష్ఠి రా.7,48; విశాఖ మ.1.14; వ.సా.4.57 ల 6.26.

ఆదివారం 12-09-2021

**మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. **మిథునం** : ఇతరులపై ఆధారపడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందు తారు. **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.

## కొబ్బరితో కోటి లాభాలు

### సంకీర్తన



మదర్స్ డే, ఫాదర్స్ డే ఇంకెన్నింటికో వాటి వాటి విశిష్టతలను పేర్కొంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉన్నప్పుడు కొబ్బరికాయకు ఎందుకు ఉండకూడదు? అదే చర్చ జరిగి ఇప్పుడు కొబ్బరికాయలకో దినం నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కోకనట్ డెవలప్ మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాలు సెప్టెంబర్ 2న జరుగనున్నాయి. అంతేకాదు ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యూనిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే.

కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభకారార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతి శయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరి కాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే .వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అదారపడివున్నాయి. కోట్లాదిమంది జనం కొబ్బరి పంటనే జీవనాదారం చేసుకుని వుంటున్నారు .

కొబ్బరికాయలో నలబై%తొమ్మిది శాతం లారిక్ యాసిడ్ వుంటుంది .ఇది తల్లి పాలకు దాదాపు సరి సమానం అంట. కొబ్బరినూనెలో వుండే పాటియాసిడ్స్, వైరల్, ఫంగల్, బ్యాక్టీరియల్ వంటి మానవజాతి ఎదుర్కొనే రుగ్మతలను తగ్గించడములో సహాయ పడతాయి. పోషకాలతో కూడిన ఆహారాన్ని ,పానీయాన్ని అందిచడముతో పాటు ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. కొబ్బరి చెట్టులో ప్రతీ భాగము అన్నిరకాలగాను ఉపయోగ పడుతోంది. అందుకే దీనిని మానవుల పాలిట కల్ప వృక్షము అంటారు.

విజయవాడలో సదస్సు

విజయవాడలో ఎంజీ రోడ్డులో స్వర్ణ వేదికలో కొబ్బరికాయల దినోత్సవం కార్యక్రమం జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 500 మందికి పైగా కొబ్బరి సాగు రైతులు ఈ సదస్సుకు హాజరవుతారని అంచనా. కొబ్బరికాయల వాడకం ప్రాముఖ్యంపై ప్రజలకు తెలియజేయడం కూల్‌డ్రింక్‌ల కన్నా సహజసిద్ధమైన కొబ్బరి నీళ్లు తాగడంలో ప్రయోజనాలు వివరించడం కొబ్బరి పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాల ప్రధాన లక్ష్యం.

ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం

ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యూనిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే. కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభ కార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతిశయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే.

వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అధారపడివున్నాయి . కోట్లాదిమంది జనం కొబ్బరిపంటనే జీవనాధారం చేసుకుని వుంటున్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతుంటే
# రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు
### విశాఖ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భోగి రమణ



భీమునిపట్నం : కరోనా లాంటి కష్టకాలంలో ప్రజలను ఆదుకోవడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విఫల మయ్యాయని విశాఖ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు భోగి రమణ అన్నారు.శనివారం ఓ ప్రైవేట్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భోగి రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి, కరెంట్ బిల్లుల చార్జీలు పెంచి సుమారు 9వేల కోట్ల రూపాయలు పైచిలుకు ప్రజలపై భారం మోపారు అని ఆరోపించారు.పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్నంటుతుంటే రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయ మని అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పలు పథకాలు నేడు సమర్థ వంతంగా ప్రజలందరికీ అందడం లేదన్నారు. ఇసుక కొరత, ముస్లింలను మోసగించడం, రైతుల వెన్ను విరిచే విధంగా మోటార్ కు మీటర్లు ఏర్పాటు చేసి అరాచకాలకు పాల్పడుతున్నారనీ ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్ పై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు ధోరణి అవలంబిస్తోందని ఇటువంటి పరిస్థితులు లను కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ప్రజా పక్షాన నిలబడి పోరాటం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి అభ్యర్థులు బండారు నాయుడు, అరుణ్ కుమార్, అప్పారావు, గోపి, అచ్చి బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిలువ ఉన్న నీటిని బయటకు వెళ్లడానికి మార్గం



అనంతగిరి : అనంతగిరి పంచాయతీ బొడ్డచెట్టుకోలనీ మలుపు వద్ద అరుకు మెయిన్ రోడ్డు వద్ద వర్షపు నీటి నిలువ వలన నీరు నిలువ వలన మలుపు వద్ద ద్విచక్ర వాహనాలు యాక్సిడెంట్‌లు అవుతుండడం వలన....

మార్నింగ్ వాకర్స్ దీసరి గంగరాజు, సోమేల నాగులు, నందుల స్వామి, కొర్ర శ్రీరాములు, సాగర అప్పలరాజు, యేడ సుబ్బా రావు నీటి నిలువను కాలువ చేసి వర్షపు నీరు వెళ్లడానికి మార్గం చేశారు. దీనిపై అధికారులు స్పందించి తగుచర్యలు తీసు కోవాలని అధికారులను కోరడం జరిగింది.

# ఆటో డ్రైవర్ మృతి పై కేసు నమోదు

అనంతగిరి : అనంతగిరిలో ఆటో బోల్తాపడిన సంఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం. విజయనగరం జిల్లాకు చెందిన పోలిబాగ్ కాలని నివాసి కేశం రామకృష్ణ( 23) వారపు సంతలలో తిరిగి బట్టల వ్యాపారం చేసుకొని జీవిస్తున్నాడు. ఎప్పటిలాగే ఈ నెల 10 న అరుకులో జరుగు వారపు సంతలో బట్టలు అమ్ముకొనుటకు మృతుడు తనయొక్క ఏ పి 39 టి క్యు 4600 నెంబర్ గల ఆటోలో మృతుడు, మరి కొంతమందికలిసి బయలుదేరి అరకు వెళ్లి సంత పనులు ముగించుకుని తిరిగి వారి గ్రామం వెళ్ళుటకు అదే ఆటోలో మృతుడు, మరియు అమర నరసింగరావు , అమర పవన్ కుమార్, ఆర్జిల్లా రాజు కలిసి, విజయనగరం వెళ్లుచుండగా మార్గమధ్యలో అనంతగిరి మండలం మర్ధగూడ గ్రామ సమీపంలోని కాఫీ ప్లాంటేషన్ దగ్గర వచ్చేసరికి సాయంత్రం 4 గంటల సమయంలో విపరీతమైన గాలి వర్షం పడటం వలన ముందుకు వెళ్ళుటకు రోడ్డు కనబడక పోవడం తో సదరు ఆటో డ్రైవర్ మృతుడు స్పీడుగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా, ఆటో నడిపి అదుపు చేయలేక రోడ్డుకు ఎడమవైపు తిరగ పెట్టి నట్లు, ప్రమాదంలో ఆటో నడుపుతున్న మృతుడికి ఆటో అదిమి వేయగా ముక్కు నుంచి అధిక రక్తస్రావం జరిగిందని, మిగిలిన ప్రయాణి కులకు ఎటువంటి దెబ్బలు తగిలక పోవడం తో వారు 108 అంబులెన్స్ ద్వారా మృతుడిని ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తీసు కుని వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం 5:30 కి చనిపోయినట్లు మృతుడి తండ్రి. రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పంట సమస్యలపై రైతులకు అవగాహన



దేవరాపల్లి : మండలంలో తెనుగుపూడి గ్రామం లో రిలయన్స్ ఫౌండేషన్ వారు మరియు కృషి విజ్ఞాన్ కేంద్రం కొండెంపూడి బుచ్చెయ్యపేట సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ప్రస్తుత పంటల సమస్యల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.రాజ్ కుమార్, డాక్టర్ వి.గౌరీ పాల్గొన్నారు. ఎన్.రాజ్ కుమార్ మాట్లాడుతూ చెఱుకు లో చీడిపీడల నివారణ,నీటి యాజమాన్యం ,ఎరువులు యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. చెఱుకు లో ఎరువుల వేసిన ప్రతిసారి తేలిక పాటి తడులు ఇవ్వాలి. చివరిగా మొక్క మొదళ్ళ కు మట్టిని ఎగ ద్రోసె ముందు 90 -100 రోజులప్పుడు వయస్సు గల మొక్కలకు ఎకరానికి వంద కిలోలు యూరియ, వంద కిలోలు మ్యూరిట్ అఫ్ పోటాష్ ను మొక్కమొదలు వద్ద చిన్న గోతులో వేసి కప్పాలి. ఆ తరువాత మొక్క మొదలు ఎగ ద్రోయాలన్నారు. డాక్టర్. గౌరీ మాట్లాడుతూ వరి సాగులో నాణ్యమైన విత్తన ఎంపిక నుండి పంటకోత వరకు సరైన యాజ మాన్య మెళకువలు పాటించిన యెడల సాగు ఖర్చు తగ్గి మంచి దిగుబడులు పొందవచ్చన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి మాట్లాడుతూ రైతులు వ్యవసాయం, పాడి పరిశ్రమ పై సలహాలు సూచనలు కొరకు రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 180041908800 ను సంప్రదించలన్నారు.


ఈ కార్య క్రమంలో రైతులు ఎమ్.నర్సింగరావు రమణ ,జె. రమణ మహిళ రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రతినిధి వి.వెంకట రాము తదితరులు పాల్గొన్నారు.

# [illegible]
### - ఆప్కాస్ ఏర్పాటుతో దళారి వ్యవస్థను నిర్మూలించాం
### - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : పారిశుద్ధ్య కార్మికులకు ఎంత చేసినా తక్కువే అవుతుందని చెప్పిన సీఎం జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు అందరికీ ప్రతి నెలా 1 వ తేదీన జీతాలను అందిస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వర రావు (నాని) చెప్పారు. కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్ర నగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని న్యూఢిల్లీలోని నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ కు చెందిన రాహుల్, శ్రీదేవి గుడివాడ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్య క్షుడు అద్దేపల్లి పురుషోత్తం, అధ్యక్షుడు గుళ్ళపల్లి శ్రీను, కార్యదర్శి ధనాల బుజ్జి తదితరులు కలిశారు. ఈ సందర్భంగా అద్దేపల్లి పురుషోత్తం మాట్లాడుతూ గుడివాడ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న 199 మందికి సఫాయి కర్మచారిలుగా గుర్తించి సర్టిఫికెట్లను అందజేసినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సౌజన్యంతో నేషనల్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అధికారులు పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన శిక్షణను అందించారని చెప్పారు. సఫాయి కర్మచారి సర్టిఫికెట్ పొందిన పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వం ద్వారా అనేక ప్రోత్సాహకాలు అందుతాయన్నారు. కార్మికుల పిల్లల ఉన్నత చదువులకు మెరుగైన అవకాశాలను కల్పిస్తారని, స్కాలర్ షిప్ ను కూడా అందజేస్తారన్నారు. వ్యక్తిగత రుణాలకు కూడా రెండింతల సబ్సిడీ ఉంటుందన్నారు. సర్టిఫికెట్ అందుకున్న తర్వాత ప్రతి కార్మికుడికీ రూ.40 వేల సాయాన్ని అందజేస్తారన్నారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ సఫాయి కర్మచారిలుగా సర్టిఫికెట్లను అందుకున్న కార్మికులు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కాగా రాష్ట్రంలో దళారీ వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ.18 వేల కనీస వేతనాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి సీఎం జగన్మోహనరెడ్డి కట్టుబడి ఉన్నారని మంత్రి కొడాలి నాని చెప్పారు.

## మంత్రి, శాప్ ఛైర్మన్ చేతుల మీదుగా
# వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్‌కు ఘన సన్మానం



కాకినాడ : మచిలీపట్టణంలో జరుగుతున్న రాష్ట్ర జూనియర్ సాఫ్ట్ బాల్ మీట్‌లో రాష్ట్ర క్రీడా ప్రతిభ అవార్డు గ్రహీత, కాకినాడ రూరల్ పెద్దాపర్పాడు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బివిబిఎస్‌వి.ప్రసాద్(సాఫ్ట్ బాల్)ను రాష్ట్ర మంత్రి పేర్ని నాని,ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్సు అధారటీ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సనానిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారు మూల ప్రాంతం పాఠశాలకు చెందిన విద్యార్థులలో గల క్రీడా ప్రతిభను గుర్తించి వారిని మంచి క్రీడాకారు లుగా తర్ఫీదు ఇచ్చి తీర్చి దిద్దుతున్న ప్రసాద్ సేవలను అభినందించారు. ప్రతి ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు విద్యార్థులకు క్రీడల పట్ల శ్రద్ధ కలిగేలా వారిని ప్రోత్సహించాలి కోరారు. ఈసందర్భంగా సన్మాన గ్రహీత ప్రసాద్ మాట్లాడుతూ అవార్డులు,సన్మానాలు మరింత ఉత్సాహాన్ని ,బాధ్యతను పెంచాయని క్రీడాకారులను తయారు చేయడంలో శక్తి వంచన లేని కృషి చేసి రాష్ట్ర స్థాయిలో మంచి క్రీడాకారులను అందిస్తానని ఈసందర్భంగా అన్నారు.




# మోపిదేవిని మర్యాదపూర్వకంగా కలిసిన పూడిమడక వైసీపీ నాయకులు

అచ్యుతాపురం : మాజీ మంత్రి , రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణను , మత్స్యకార కార్పోరేషన్ చైర్మన్ కోలా గురువులను శనివారం పూడిమడక వైసిపి నాయకులు చేపల శ్రీరాములు , మేరుగు చినరాజులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో రోడ్లను బాగు చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి





గుడివాడ : రాష్ట్రంలో రోడ్లను బాగు చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే ఆయా పనులు ప్రారంభమవుతాయని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. కృష్ణాజిల్లా గుడివాడ నియోజకవర్గంలో రూ. 15.42 కోట్ల వ్యయంతో చేపట్టిన పీఎంజేఎస్వై రోడ్ల నిర్మాణ పనులపై శనివారం మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలోని గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాలు, గుడివాడ పట్టణంలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రూ.46.36 కోట్ల నిధులతో పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. రూ.47.02 కోట్ల వ్యయంతో ఆర్.అండ్.బీ రహదారులు, రూ. 15.42 కోట్లతో పీఎంజేఎస్వై రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రాధాన్యతా క్రమంలో రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఎంతో కాలంగా గుడివాడ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న గుడివాడ - కంకిపాడు ప్రధాన రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు ప్రారంభించామని తెలిపారు. రూ. 16.10 కోట్ల వ్యయంతో గుడివాడ నుండి పెదపారుపూడి వరకు 10 మీటర్ల సీసీ, బీటీ రోడ్లతో పాటు రిటైనింగ్ వాలను నిర్మించడం జరుగుతుందని చెప్పారు. ఇదిలా ఉండగా వైఎస్ జగన్మోహనరెడ్డి చేపట్టిన ప్రజాసంకల్ప యాత్ర సందర్భంగా అనేక ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న రోడ్లను చూశారని చెప్పారు. చాలా ఏళ్ళుగా నిర్మించని రోడ్లను కూడా పూర్తి చేయాలని ఆదేశించారని చెప్పారు. రూ.6,400 కోట్లతో కొత్త రోడ్ల నిర్మాణానికి కార్యాచరణను రూపొందించారని తెలిపారు.

మండల కేంద్రాల నుండి జిల్లా కేంద్రాలకు చేరుకునే రోడ్లపై ఇబ్బందులతో కూడిన ప్రయాణానికి ఇక తెర పడనుందని చెప్పారు. తొలి దశలో రూ.3,014 కోట్లతో 1,244 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రెండవ దశలో రూ.3,386 కోట్ల వ్యయంతో 1,268 కిలోమీటర్ల మేర రోడ్లు రానున్నాయని చెప్పారు. మండలాల నుండి జిల్లా కేంద్రాలకు రెండు లైన్ల రోడ్లను నిర్మిస్తారని తెలిపారు. పాడైన రోడ్లను బాగు చేయడానికి ప్రభుత్వం ఇప్పటికే టెండర్లను పిలిచిందన్నారు. పిలవని రోడ్లకు కూడా టెండర్లను ఆహ్వానించాలని సీఎం జగన్మో హనరెడ్డి ఆదేశించారన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల ప్రగతి, ప్రతిపాదనలపై కూడా సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షించారని తెలిపారు. నగరాల్లో, పట్టణాల్లో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి ఆర్థిక సాయం



దేవరాపల్లి : మండలం లోని మామిడిపల్లి గ్రామానికి చెందిన జూ రెడ్డి దేముడు నాయుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందు లతో సతమతమవుతున్న కుటుంబానికి సర్కార్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ అండగా నిలిచింది. పూడి వర హాలమ్మ వర్ధంతి సందర్భంగా ఈ సంస్థ ఆధ్వర్యంలో దేముడు నాయుడు భార్య శిరీష కు సంస్థ తరపున 10.000 రూపాయలు, పూడి సర్కార్ కుమారులు హరి బుజ్జిలు మరో 15 వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం శనివారం అందజేశారు ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ పూడి కృష్ణమనాయుడు(బుజ్జి) గ్రామ పెద్దలు లెక్కల సత్యనారాయణ, పోతల రాజునాయుడు, పూడి ఎరుకు నాయుడు, నారాయణ మూర్తి, నౌడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ సెకండ్ వేవ్‌లో దుర్మరణం పాలైన టీడీపీ నాయకుల కుటుంబాలను పరామర్శించిన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు కోవిడ్ సెకండ్‌వేవ్ లో దుర్మరణం పాలైన కుటుం బాలు సత్తారపు రమేష్, కొండ్రు శేఖర్ బాబు, కొండ్రు కిషోర్, కాసరపు పోలమ్మ ల కుటుంబాలను శనివారం పరామర్శించి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రెండో వార్డు అధ్యక్షులు బడికంతం నీలకంతం, మాజీ కౌన్సిలర్ చురకల రమణ నాయకులు కనకల అప్పల నాయుడు మారోజు సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షులు వెంటపల్లి యోగేశ్వరరావు, పార్టీ నాయకులు కె.ఎల్లాజీ, టిఎన్‌టియుసి వియ్యపు పోతురాజు ,మాజీ కౌన్సిలర్ పిట్టా వెంకట్రావు, ఊళ్ళ దుర్గారావు, జి పోలరాజు, సత్తారపు చిన్న అప్పల రెడ్డి, దాసరి రామారావు మాజీ కౌన్సిలర్ చాట్ల రమణ, కొక్కిరి అప్పన్న పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏ.కొత్తపల్లి లో ఇంటర్ విద్యార్థిని మిస్సింగ్



దేవరాపల్లి : మండలంలోని ఏ. కొత్తపల్లి పంచాయితీ శివారు సంజీవ పురం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి నాగమణి ఈనెల 1వ తేదీన 10 గంటలకు బయటికి వెళ్తానని ఇంటి వద్ద తల్లిదండ్రు లకు చెప్పి వెళ్లిన నాగమణి నేటికీ తిరిగి రాకపోవడంతో తల్లి దండ్రుల చుట్టు పక్కల గ్రామాల బంధువుల్ని అడ గగా ఆచూకీ తెలియకపోవడంతో తండ్రి నారాయణమూర్తి ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై ఎస్ఐ పి.సింహాచలం కేసు నమోదు చేశారు.

# భార్య ఆచూకీ కోసం భర్త ఫిర్యాదు



దేవరాపల్లి : మండలంలోని లోని తామరబ్బా పంచాయితీ శివారు బోడ్డపాడు గ్రామానికి చెందిన ముసలి మీనాక్షి ఈనెల 8వ తేదీన సాయంత్రం 6 గంటల సమయంలో బయటికి వెళ్తాను అని చెప్పి వెళ్ళిపోయింది. నేటికి ఆమె జాడ రాకపోవడంతో భర్త అయిన కన్నలదొర శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ పి. సింహా చలం ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వరుస మిస్సింగ్ కేసులు దొంగ తనాలతో మండల వాసులు బెంబేలెత్తుతున్నారు.

# టౌన్‌షిప్ పరిధిలోగల ట్రైబల్ మ్యూజియం తహశీల్దార్ ఆఫీసులకు అడ్డుగా ఉన్న దుకాణాలను తొలగించాలి?



అరకులోయ : మండల కేంద్రంలో గల టౌన్షిప్ పరిధిలోని తాసిల్దార్ ఆఫీస్ ట్రైబల్ మ్యూజియం లకు అడ్డుగా ఉన్న ప్రాణాలను తొలగించాలని అరకులోయ మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో స్థానిక విఆర్వో శనివారం దండోరా నిర్వహించారు. గతంలో ఎన్నిమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ పట్టించుకోకుండా యధా విధిగా కొనసాగిస్తూ ఉండడంతో గమనించిన ప్రభుత్వ అధికారులు శనివారం టామ్ టామ్ జరిపారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు. వీఆర్వో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ సత్యవతిమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన నధియా




పరవాడ : ఎంఎస్ ఎంఇ డైరక్టర్ గా నూతనంగా నియమించబడిన తాడి గ్రామానికి చెందిన శీలం నధియా శనివారం ఎంపి బి.వి.సత్యవతిమ్మను పుష్పగుచ్చం అందజేసి మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరము దుశాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నధియాను ఎంపి సత్యవతిమ్మ అభినందించారు. రానున్న రోజుల్లో మరింత ఉన్నతస్థాయికి ఎదుగాలానీ అకాక్షించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సింహాల స్వైరవిహారం



అరకులోయ : అరకు మండలంలోని ప్రధాన రహదారి కూడలి వద్ద గ్రామ సింహాలు రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి సీజన్ కావడంతో గ్రామ సింహాలు వస్తు పోతున్న వాహనాలను అలాగే ద్విచక్ర వాహనదారులు బళ్ళు కి అడ్డురావడంతో ఇబ్బందికరంగా ఉంటుందని పలువురు వాహనచోదకులు వాపోతున్నారు.

# సింహాచలేశున్ని దర్శించుకున్న పలువురు ప్రముఖులు







సింహాచలం: సింహగిరి పై వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని శనివారం విశాఖ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయ్ నిర్మలమరియుటీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే అనిత విశాఖ టీడీపీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిపాశర్ల ప్రసాద్ తదితరులు దర్శించుకున్నారు.

సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలుకగా ఆలయంలో పూజలు అనంతరం కప్పస్తంభ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు బేడా మండపంలో వీరికి వైధి కులువేద ఆశీర్వచనం పలుకగా అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వివేకానందుడు యువతకు'మార్గదర్శి' వివేకానంద సంస్థలో పలు సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం : వివేకానందుడు యువతకు.. 'మార్గదర్శి'అని వివేకానంద సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు వ్యాఖ్యానించారు. భరతజాతి ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకువెళ్లిన మహోన్నతుడు అని అభివర్ణించారు. వివేకా నందుడు చికాగోలో ప్రసంగించి 128 పూర్తైన సందర్భంగా వివేకానంద సంస్థలు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వృద్ధులకు, అనాథలకు, పేదలకు నూతన వస్త్రాలు, దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అల్లు మల్లు సోంబాబు, కోదండం, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల15 న పెదవలసలో మెగా వైద్య శిబిరం

పాడేరు : ఈ నెల 15 వ తేదీన జి.కె మండలం పెదవలస గ్రామంలో మెగా మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నామని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి. రోణంకి గోపాల క్రిష్ణ శని వారం ఒక ప్రకటనలో తెలియజేసారు. వైద్య శిబిరంలో నాణ్యమైన వైద్యం అందించి ఉచితంగా మందులు సరఫరా చేస్తారని చెప్పారు. ఆరోగ్య శ్రీ, ఐటీడీఏ సంయుక్తంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని మండలం లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న 15 కేజీల గంజాయి స్వాధీనం



చిలకల గడ్డ ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర అనంతగిరి పోలీసు వారు వాహన తనిఖీ చేయుచుండగా అరకు ఏరియాకి చెందిన యువకులు

1) పాంగి ఎలిబాబు సన్ ఆఫ్ మోహన్ దాస్ 29 సం॥ ఎస్టీ కమ్మర, గత్తర జల్లెడ గ్రామం, కొరాయి పంచాయితీ, డుంబ్రి గూడ మండలం; 2)కిముడు ప్రశాంత్ సన్ ఆఫ్ వీరయ్య, 26 సం.॥ ఎస్టీ వాల్మీకి, జకరవలస గ్రామం, గుంట గన్నెల పంచాయతీ, డంబ్రిగుడ మండలం; 3)సమర్ధి రాజు సన్ ఆఫ్ నీలకంతం, 31 సం॥ ఎస్టీవాల్మీకి, డ్రైవర్, అరకువాలీ గ్రామం మరియు మండలంఅను వ్యక్తులు AP 31 TB 7207 నెంబర్ గల ఆటోలో అక్రమంగా 15 కేజీల గంజాయి తరలిస్తుండగా ఎస్ఐ సిబ్బంది సహాయంతో పట్టుకొని విశాఖ పట్నం సెంట్రల్ జైలుకి తరలించడమైనది. ఆటో డ్రైవర్ అయిన నాలుగో ముద్దాయి జాగారపు గణేష్ సన్ఆఫ్ నాగరాజు బాలయ్య కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నంకు చెందిన వ్యక్తి ఆటో నుంచి పరారి అయినాడు.

### నేడు 18 సం॥ దాటిన వారందరూ కోవిడ్ వాక్సినేషన్ తప్పనిసరిగా వేయించుకోవాలి

అనంతగిరి: అందరు పంచా యతీ కార్యదర్శులకు మరియు గ్రామ రెవిన్యూ అధి కారుల నకు తెలియజేయు నది ఏమనగా గ్రామ సచి వాలయ ములలో వాలంటీర్లు ద్వారా 18 సంవత్సరాల దాటిన వారం దరినీ గుర్తించి నేడు (ఆదివారం) అందరూ కోవిడ్ వాక్సినేషన్ వేసుకొనేటట్లు చూడవలసినదిగా ఆదేశించడమైనది. కోవిడ్ వాక్సినేషన్ పై జిల్లా కలెక్టర్, విశాఖ పట్నం వారు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేయుదురు. కావున అందరు పంచా యతీ కార్యదర్శులు పూర్తి స్థాయిలో వాక్సినేషన్ జరిగేటట్లు చూడ వలసి నదిగా తెలియ జేయ డమైనదని ఇందులకు తప్ప రాదని, అందరూ విఆర్వో లకు గ్రామ సచివాలయ కార్యదర్శులకు, వెంకటవరప్రసాద్, తహసీల్దార్, ఎమ్పీడీఓ నగేష్ తెలిపారు.

# 'అయ్యప్పస్వామి' రూపంలో శ్రీ సిద్ధి వినాయకుడు



విశాఖపట్నం : అయ్యప్పస్వామి రూపంలో దొండపర్తి, అల్లూరి వారి వీధిలో దర్శనమిస్తున్న శ్రీ సిద్ధి వినాయకుడు. ఈ కార్యక్రమం రియల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అసోసియేషన్ సభ్యులు అల్లూరి అభినయ్ రెడ్డి, జగదీష్, ఆర్యరెడ్డి, లోకేష్ రెడ్డి, సాయి దినేష్ రెడ్డి, రాజేష్ రెడ్డి, చైతన్య కుమార్, నితిన్ రెడ్డి, జస్వంత్ రెడ్డి, దివ్యన్ష్ రెడ్డి, శ్యామ్ కుమార్, గణేష్ రెడ్డి, సందీప్ రెడ్డి, చరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 55 వవార్డు ధర్మనగర్ సిద్ధార్ధ సేవా సమాజం గ్రామ ప్రజలు విన్నపము



విశాఖపట్నం : 55 వవార్డు ధర్మనగర్ సిద్ధార్ధ సేవా సమాజం గ్రామ ప్రజలు విన్నపము ఏమనగా. అయ్యా.. మా ధర్మా నగర్ సిద్ధార్థ సేవా సమాజం యందు సుమారు 1500 జనాభా కలరు. మా గ్రామంలో గత 42 సంవత్సరాలుగా ఏటువంటి గ్రామ ఎలక్షన్స్ లేకుండా. ఏకాభిప్రాయంతో కుటుంబ పరిపాలన జరుగుతుంది. మా గ్రామంలో ఎప్పటి నుంచో ఎలక్షన్ పెట్టమని. ప్రస్తుత గ్రామాఅధ్యక్ష సెక్రటరీగా ఉంటున్న. ఆకుల అప్పల మూర్తి. తుపాకుల వెంకట్రావు. అనే వ్యక్తులకు గ్రామ ప్రజలు అడుగుతున్న అప్పటికీ. ఎటువంటి ఎలక్ష సన్స్ పెట్టకుండా కుటుంబ పరిపాలన సాగిస్తున్నారు.

ప్రస్తుతం వీరు వయసు. 80 సంవత్సరాలు కావస్తున్నా. పదవి వ్యామోహంతో తో గ్రామంలో ఎటువంటి ఎన్నికలు జరగకుండా అడ్డుపడు తున్నారు. అలాగే మా గ్రామంలో మహిళలు యువకులు పెద్దలు చాలామంది ఉన్నప్పటికీ. ఎవరినీ సంప్రదించకుండా వారు ఇరువురు మాత్రమే. గ్రామ పరిపాలన చేస్తున్నారు. ఎన్నికల పెట్టమని పలుమార్లు అడిగినా. మా గ్రామంలో యువకులను పెద్దలకు రెండు వర్గాలుగా చీల్చి. మాలో మాకు గొడవలు పెడుతున్నారు. అలాగే వారికి కావలసిన వారికి మరియు కుటుంబ సభ్యులకి. గ్రామ సభ్యులుగాచేర్చుకుని ఏకపక్ష నిర్ణయాలతో గ్రామాన్ని నాశనం చేస్తున్నారు. దయచేసి ప్రజాస్వామ్య పద్ధతిలో మా సిద్ధార్థ సేవా సమాజం నందు గ్రామ ఎలక్షన్స్ పెట్టి. గ్రామ ప్రజలు ఎన్నుకునే వారిని గ్రామ అధ్యక్ష సెక్రటరీగా వ్యవహరించాలని , సిద్ధార్థ సేవా సమాజంలోని కొంతమంది పెద్దలు, మహిళలు, యువకులు సుమారు 300 మంది ఈరోజు సిద్ధార్థ సేవా సమాజం నందు. ప్లకార్డులు పట్టుకుని. కోవిడ్ నియంత్రణ నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేశారు. కావున మా గ్రామంలో ఎటువంటి లాండ్ & ఆర్డర్ ప్రాబ్లం రాకుండా జీవీఎంసీ వారు. రెవిన్యూ సిబ్బంది వారు. పోలీసు వారు. కలుగజేసుకుని మా సిద్ధార్థ సేవా సమాజం నందు గ్రామ ఎలక్షన్స్ జరిపించవలసిందిగా కోరుచున్నాం.




నెడ్‌క్యాప్ చైర్మన్ కెకె రాజుని కలిసి వినతిపత్రం అందజేసిన 55వ వార్డు ధర్మనగర్ సిద్ధార్ధ సేవా సమాజం గ్రామ ప్రజలు




# బరువు తగ్గించే రాగి అంబలితో ఎన్నో లాభాలు..!

**ధాన్యపు గింజలైన రాగుల్లో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. అవి మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే రాగులతో తయారు చేసే అంబలిని తాగడం వల్ల మనకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ప్రధానంగా బరువు తగ్గుతారు. ఇంకా చాలా లాభాలే ఉన్నాయి. ఈ క్రమంలో రాగి అంబలిని ఎలా తయారు చేయాలో, దాంతో మనకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.**



రాగులను కొంత పరిమాణంలో తీసుకుని వాటిని కొన్ని గంటల పాటు నీటిలో నానబెట్టాలి. అనంతరం వాటిని శుభ్రమైన వస్త్రంలో కట్టి మళ్లీ కొన్ని గంటల పాటు ఉంచితే అవి మొలకెత్తుతాయి. కొన్ని సార్లు రాగులు మొలకెత్తడం ఆలస్యం కూడా అవచ్చు. అయినా కొంత సేపు నిరీక్షించి మొలకెత్తిన రాగులను సేకరించాలి. వాటిని బాగా ఎండబెట్టి దంచి పొడి చేయాలి. ఆ పొడిని కొంత నీటిలో వేసి బాగా ఉడికించాలి. దీంతో జావ తయారవుతుంది. ఇందులో అవసరం అయితే జీడిపప్పు, పల్లీలు, కిస్మిస్, తేనె వంటివి కలుపుకోవచ్చు. లేదంటే ఉప్పు, కారం కూడా కలపవచ్చు. అలా కలుపగా వచ్చేదే రాగి అంబలి. దీన్ని నిత్యం తాగితే మన శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది.

1. రాగి అంబలి శరీరానికి మంచి బలాన్ని ఇస్తుంది. రోజంతా శరీరానికి కావల్సిన శక్తి, పోషకాలు రాగి అంబలి ద్వారా అందుతాయి. దీంతో ఎక్కువ సేపు పనిచేయవచ్చు. రోజంతా ఉత్సాహంగా ఉంటుంది.

2. ఎదిగే పిల్లలకు దీనిని ఇవ్వడం వల్ల శక్తివంతంగా తయారవుతారు. చదువుల్లో బాగా ప్రతిభను కనబరుస్తారు. మెదడు చురుగ్గా ఉంటుంది.

3. రాగి అంబలికి చలువ చేసే గుణం ఉంది. దీంతో శరీరంలో ఉండే అధిక వేడిని తగ్గించుకోవచ్చు.

4. ఒక గ్లాస్ రాగి అంబలి తాగినా చాలా సేపు ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం ఎక్కువగా తినాలనిపించదు. ఇది బరువు తగ్గాలనుకునే వారికి మేలు చేస్తుంది. స్థూలకాయం ఉన్న వారు రాగి అంబలి తాగితే వేగంగా బరువు తగ్గవచ్చు.

5. ప్రతి రోజూ ఉదయం చేసే సాధారణ అల్పాహారానికి బదులుగా రాగి అంబలి తాగితే దాంతో మనం రోజంతా యాక్టివ్‌గా ఉండవచ్చు. శారీరక ద ృఢత్వం చేకూరుతుంది.

6. బీపీ, షుగర్ నియంత్రణలోకి వస్తాయి. రక్తస్రావం జరుగుతున్న వారికి రాగి అంబలి తాగిస్తే స్రావం ఆగిపోతుంది.

7. రాగి అంబలిని నిత్యం తాగుతుంటే పురుషుల్లో వీర్యం వ ృద్ధి చెందుతుంది.

# అనారోగ్య సమస్యలను మటుమాయం చేసే నువ్వుల నూనె...



**ఇప్పుడంటే అన్నీ రిఫైన్డ్ నూనెలు వచ్చాయి కానీ ఒకప్పుడు మన వాళ్లు గానుగల్లో ఆడించిన నూనెలనే ఎక్కువగా వాడేవారు. అలాంటి నూనెల్లో నువ్వుల నూనె కూడా ఒకటి. తెల్లనివి, నల్లనివి అని రెండు రకాలుగా ఈ నువ్వులు ఉంటాయి. వీటి నుంచి తీసే నూనెలో ఎన్నో రకాల పోషక పదార్థాలు ఉంటాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్ ఇ, కాల్షియం, జింక్, ఐరన్, థయామిన్, ఒమెగా 6 ఫ్యాటీ యాసిడ్లు, ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో మనకు పుష్కలంగా లభిస్తాయి. ఈ క్రమంలో నువ్వుల నూనెను నిత్యం మన ఆహారంలో భాగం చేసుకుంటే కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**

1. నువ్వుల నూనెలో విటమిన్ ఇ, బిలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని సంరక్షించడమే కాదు, అన్ని రకాల చర్మ సమస్యలను దూరం చేస్తాయి. నువ్వుల నూనెను తరచూ వాడడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది. చర్మం మ ృదువుగా మారుతుంది.

2. నిత్యం స్నానం చేసే ముందు చిన్న పిల్లలకు నువ్వుల నూనెతో మర్దనా చేస్తే వారి శరీరం బాగా ఎదుగుతుంది. మెదడు పదునుగా మారుతుంది. చిన్నారుల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. ఈ నూనెలో ఉండే పోషకాలన్నీ పిల్లలకు లభిస్తాయి. అయితే పెద్దలు కూడా స్నానానికి ముందు నువ్వుల నూనెతో మర్దనా చేసుకోవచ్చు.

3. నువ్వుల నూనెలో ఒమెగా-3,6 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. శరీరంలో పేరుకుపోయిన కొలెస్ట్రాల్ నిల్వలను తగ్గిస్తాయి.

4. కాపర్, ఇతర పవర్‌ఫుల్ యాంటీ ఆక్సిడెంట్లు నువ్వుల నూనెలో ఉంటాయి. దీంతో ఇవి కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి.

కొద్దిగా నువ్వుల నూనెను తీసుకుని కొంచెం వేడి చేసి మోకాళ్లపై రాసుకుంటే నొప్పులు, వాపులు తగ్గిపోతాయి.

5. పైన చెప్పిన విధంగా నువ్వుల నూనెను శరీరంపై కొవ్వు ఉన్న ప్రాంతాల్లో రాస్తే అధికంగా ఉన్న కొవ్వు కరిగిపోతుంది.

6. నువ్వుల నూనెలో ఉండే పోషకాలు ఎముకలకు ద ృఢత్వాన్ని ఇస్తాయి. రక్తనాళాలను శుభ్రం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి.

7. మధుమేహ వ్యాధి గ్రస్తులు నిత్యం 2 టేబుల్ స్పూన్ల మోతాదులో నువ్వుల నూనెను ఏవిధంగానైనా తీసుకుంటే వారి శరీరంలోని రక్తంలో ఉండే చక్కెర స్థాయిలు తగ్గుముఖం పడతాయి. దీని వల్ల షుగర్ నియంత్రణలో ఉంటుంది.

8. నువ్వుల నూనెతో తలకు మర్దనా చేస్తే జుట్టు బాగా పెరుగుతుంది. వెంట్రుకలు రాలడం తగ్గుతుంది. చుండ్రు సమస్య పోతుంది.

# చిన్నారుల్లో డిప్రెషన్



ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.

# మహిమాన్వితం.. శివగంగ ఆలయం

పద్మాకారంలో ఆలయం. కింద గం గమ్మ.. మధ్యన రాజరాజేశ్వరి మాత..ఆ పైన త్రినేత్రుడు కొలువుదీరిన మహాదుతేమైన చోటు. చుట్టూ పద్మరేకుల్లా చిన్నచిన్న శివాలయాలు.., రావి, వేప, మేడి చెట్లు అల్లుకొని త్రివ ృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం..అదే మహేశ్వరంలోని శివగంగ రాజరాజేశ్వరస్వామి ఆలయం. కాకతీయుల కాలంలో నిర్మాణమైన ఈ ఆల యం దినదినాభివ ృద్ధి చెందుతూ..భక్తుల కొంగుబంగారమై అలలారుతోంది. ఈకోవెల 6తేదీ నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. -మహేశ్వరం



కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరస్వామి ఆలయం నెలకొల్పడంతో ఈ గ్రామానికి మహేశ్వరం అని పేరు వచ్చింది. శివగంగలో కొలువుదీరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టె కట్టిపడేస్తుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో ఉంటుంది. దీనిచుట్టూ శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమ ృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్టకామేశ్వరుడు, శ్రీముకేశ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణికరి?కేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావతీశ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళగౌరీశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా ఉంటాయి.

ఆలయంలోని అష్టాదశంగా (18 సంఖ్య వచ్చేలా) నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగ ఉంటుంది. ఇక్కడ మాత్రం గంగలోనే శివుడు ఉండడంతో ఆయన కింది భాగంలోనే రాజేశ్వరీ దేవి విగ్రహాన్ని ప్రతిష'ంచారు. ఈ శివగంగలో స్నానమాచరిస్తే వారి దోషాలు పోతాయని భక్తుల నమ్మకం.

**చరిత్రకు నిలువుటద్దం గడికోట**

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం పక్కనే గడికోట నిర్మాణం నేటికీ నిలిచి ఉంది. కొంత శిథిలావస్థకు చేరినప్పటికీ కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చ్‌లతో పాటు మధ్యలో ఉన్న కొలను ను అదు'తేంగా నిర్మించారు.

**మహత్యం..త్రివ ృక్షం...:**

ఆలయం ముందున్న చెట్టుకు ఓ చరిత్ర ఉంది. రావి, వేప, మేడి చెట్లు ఒకేచోట పెరగడంతో దీన్ని తివ ృక్ష చెట్టుగా పిలుస్తారు. పిల్లలు కానివారు ఈ చెట్లకు కొత్త కొబ్బరికాయ కట్టితే పిల్లలు పుడుతారని నమ్మకం. ఈవ ృక్షం కిందనే నాగేంద్రాలయం ఉంది.

**శివగంగకు దారి ఇలా..:**


ఆలయం హైదరాబాద్ నుంచి 25 కిలో మీటర్లు దూరంలో ఉంటుంది. ఫలక్‌నుమా, మిధాని, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, రాజేంద్రనగర్ డిపోల నుంచి బస్సు సౌకర్యం ఉంది. జూబ్లీబస్ స్టేషన్ నుంచి మహేశ్వరానికి 253/ 90కె, చార్మినార్ నుంచి 253 ఎం, 253 కె, 253 టి, 253 హెచ్, సికింద్రాబాద్ నుంచి 8ఎ/ 253ఎం. జూబ్లీహిల్స్ నుంచి 253 ఎం, బస్సులు ఎక్కాలి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్ ప్రాంతాల నుంచి వచ్చే వారు ఔటర్‌రింగ్ రోడ్డు మీది నుంచి తుక్కుగూడ వరకు వచ్చి శ్రీశైలం రహదారి మీదుగా మహేశ్వరం గేట్ కమాన్ నుంచి ఆలయానికి చేరుకోవచ్చు.

**ఆలయ చరిత్ర...**

తానీషా నవాబుల వద్ద పని చేసిన అక్కన్న మాదన్నలు 1672లో వారి పర్యటనలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని పునరుద్ధరించారు. అప్పటి రాజధాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలో మీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంది. శంషాబాద్ మండలంలోని చిన గోల్కొండ, పెద్ద గోల్కొండ గ్రామాల మీదుగా అక్కన్న ,మాదన్నలు ఇక్కడికి చేరుకునేవారట.

మహేశ్వరం ఆలయంతో పాటు సమీపంలోనే కోదండరామస్వామి ఆలయం, శివగంగ పుష్కరిణి, విషు? భగవాన్, ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్న మాదన్నలు నిర్మించినట్లు ప్రతీతి . ఎనిమిదేళ్ల కాలంలో వీటి నిర్మాణం పూర్తయినట్లు చరిత్ర చెబుతోంది. 1677లో ఈ ఆలయం పునర్‌నిర్మాణంలో ఉన్నప్పుడు శ్రీశైలం దర్శనానికి వెళ్లిన శివాజీ కూడా రాజరాజేశ్వరస్వామిని దర్శించుకొని వెళ్లినట్లు చరిత్ర చెబుతుంది. 1687లో ఔరంగజేబు దాడిలో గుడిని ధ్వంసమైనట్లు చెబుతుంటారు.

శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



# ఆహారంతో ఆరోగ్యం



ఆహారంలో ప్రొటీన్లు తక్కువగా ఉంటే ఆకలి ఎక్కువగా అవుతుంది. 20 శాతం ప్రొటీన్లు ఉన్న భోజనం చేసే వారితో పోలిస్తే 15 శాతం ప్రొటీన్లు ఉన్న భోజనం తీసుకునే వారు ఒక రోజులో 260 క్యాలరీలు ఎక్కువగా తీసుకుంటారు. 70 శాతం అదనపు క్యాలరీలు మనం రోజూ తినే చిరు తిండ్లతోనే సమకూరుతుంది. సంవత్సరం గడిచే సరికి సుమారు ఐదు నుంచి ఎనిమిది కిలోల బరువు కూడా పెరుగుతాము. దీన్ని నివారించాలంటే మాంసం, చేపలు, కోడిగుడ్ల వంటి ఆహారాన్ని సాధారణంగా తీసుకునే దాని కన్నా ఎక్కువగా తీసుకోవాలి. మనం తీసుకునే ఆహారంలో ప్రొటీన్ల నిష్పత్తి తగ్గితే ఆకలి పెరుగుతుంది. తద్వారా ఇంకా తింటాం. దీంతో శరీరంలో కెలరీలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆహారాన్ని స్వీకరించడంలో సమతుల్యత, వైవిధ్యం, మితంగా వ్యవహరించడం అనేవి ఆరోగ్యకరమైన అలవాటు. అలా అని ఒకేసారి తినేదాని కంటే అధికంగా పట్టించినా ఇబ్బందే. ఒక్కసారే ఎక్కువ మొత్తంలో తినేకంటే రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడమే ఆరోగ్యకరమని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ క్యాలరీలు పొందకుండా, ఒకే దానిని అతిగా స్వీకరించకుండా అనేక రకాలు ఆహార పదార్థాలను కొంచెంగా తీసుకోవడం మంచిది. పోషక పదార్థాలు అధికంగా ఉండే వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకోండి. ఈ లెక్కన మంచి ఆరోగ్యం కోసం వైవిధ్యమైన 30 నుంచి 35 రకాల పోషక పదార్థాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఏ ఒక్క ఆహారం కూడా అన్నింటినీ అందించదు. మీ దినసరి ఆహార ఎంపికలో పప్పు ధాన్యాలతో చేసిన పదార్థాలు, పండ్లు, కూరగాయలు, పాల పదార్థాలు, మాంసం, చేపలు ఉండేలా చూసుకోవాలి.

దీని కోసం టైం టేబుల్‌ను తయారు చేసుకుని దాన్ని పాటించాలి. రోజు ఎన్ని కెలరీలను ఖర్చు చేయగలమో అంత మోతాదులోనే ఆహారం తీసుకోవాలి. ధాన్యాలు, పండ్లు, పప్పులు, కూరగాయలను అధికంగా తీసుకోండి. పచ్చి కూరగాయలు తీసుకుంటే పోషకాలు నేరుగా అందుతాయి. అన్నంలో, చపాతీల్లో కూర ఎక్కువ తినాలి. రోజు ఎంత తినాలి? అనే విషయంలో మన చేసే పని, ఎత్తు, ప్రస్తుత బరువు, వయస్సు, స్త్రీ, పురుషుడు ఇలా పలు లక్షణాలను అంచనా వేయాల్సి ఉంటుంది.

అధిక బరువు శరీరానికి చేటు చేస్తుంది. ఎత్తుకు సరిపోయేలా బరువు వుంటే చాలు. ఈ విషయంలో వైద్యుడిని సంప్రదించి సలహా తీసుకోండి. మితాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ఆహారాన్ని తీసుకోవడంలోనూ సమయపాలన తప్పనిసరి.

# విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులను కలిసిన టీటీడీ ఈవో



విశాఖపట్నం : తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జవహర్ రెడ్డి శనివారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులను కలిసారు. శనివారం రిషికేష్ వెళ్ళి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ చేపట్టాల్సిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై ఈఓ జవహర్ రెడ్డికి సూచనలు చేసారు. గిరిజన, హరిజన ప్రాంతాల్లో భజన మండళ్లకు పూర్వవైభవం తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోని ఆలయాలను కేంద్రంగా చేసుకుని టీటీడీ తరపున హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. తిరుమలలో సాంప్రదాయ భోజనం పేరిట శ్రీవారి ప్రసాద విక్రయం సరికాదని, విరమించుకోవాల్సిందిగా ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డికి సూచించామని తెలిపారు. సాంప్రదాయ భోజన విక్రయాలను నిలిపివేస్తూ నిర్ణయాన్ని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. టీటీడీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఈవో జవహర్ రెడ్డి ఈ సందర్భంగా పీఠాధిపతుల దృష్టికి తీసుకొచ్చారు. చిల్డ్రన్ స్పెషాలిటీ హాస్పిటల్ ను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నామని, ఈ మేరకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని వివరించారు. టీటీడీ ద్వారా గోరక్షణ కోసం విస్తృత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వీటిపై స్వరూపానందేంద్ర స్వామి ఈ ఓ జవహర్ రెడ్డిని అభినందించారు.

# శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి అంతర్జాతీయ గుర్తింపు






సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి ఐఎస్ఓ (ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్) 9001:2015 సర్టిఫికెట్ లభించింది. ఆలయానికి చెందిన అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకుని హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేష న్ సంస్థ ఈ గుర్తింపునిచ్చింది. ఈ సర్టిఫికెట్ ను రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్‌ఈఓ సూర్యకళ అందుకున్నారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఉద్యోగుల నాణ్యమైన సేవలు పరిశుభ్రత పచ్చదనంలాంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ అవార్డునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులకు నాణ్యమైన సేవలందిచడంతోపాటు... హిందూ ధర్మాన్ని సంస్కృతిని సింహాచలం దేవస్థానం ప్రమోట్ చేస్తోందని సర్టిఫికెట్ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈఓ సూర్యకళ మాట్లాడుతూ మంత్రిగారి చేతులమీదుగా ఈ అవార్డును స్వీకరించడం చాలా శుభ పరిమాణం. ఇది శుభ దినం. ముఖ్యంగా గత ఆర్నెళ్ల నుంచి దేవస్థానంలో ఉద్యోగుల నాణ్యమైన సేవల గురించి ఆడిటర్ ద్వారా అంతర్జాతీయ సంస్థకు సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తూ వచ్చాం.

అంతర్జాతీయ ప్రమాణాలను మేం అందుకున్నాం. ఫుడ్ అండ్ సేఫ్టీ ఆడిటింగ్ ప్రస్తుతం దేవస్థానంలో జరుగుతోంది. ఆ రంగంల్లోనూ ఐఎస్ఓ సర్టిఫికెట్ వస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

# గీతం బి.ఫార్మశీ అడ్మిషన్లు

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ద్వారా 2021 విద్యా సంవత్సరానికి బి.ఫార్మశీ, ఎమ్.ఫార్మశీ కోర్సులలో అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ డీన్ ప్రొఫెసర్ ఎస్.గణపతి శనివారం తెలిపారు. ఎమ్.ఫార్మశీలో ఫార్మస్యూటికల్ ఎనాలసిస్, ఫార్మస్యూటికల్ కెమిస్ట్రీ, ఫార్మస్యూటికల్ క్వాలిటీ ఎస్యూరెన్స్, ఫార్మస్యూటిక్స్, ఫార్మకాలజీ స్పెషలైజేషన్‌లను ఆఫర్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఫార్మశీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఇ)ల గుర్తింపుతో నిర్వహిస్తున్న ఈ కోర్సులను పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దునట్లు ఆయన పేర్కొన్నారు. బిఫార్మశీ కోర్సులో ప్రవేశానికి ఇంటర్‌మీడియట్ లేదా తత్సమాన పరీక్షలో బైపిసి లేదా ఎమ్‌పిసి సబ్జెక్టులలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, ఎమ్‌ఫార్మశీ కోర్సులలో ప్రవేశానికి బి.ఫార్మశీలో 50 శాతం ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే జి.ప్యాట్ 2021లో ఉత్తీర్ణత సాధించిన వారికి నేరుగా ప్రవేశం కల్పిస్తామన్నారు ఇతర వివరాలకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీను సంప్రదించాల్సిందిగా సూచించారు. ఔషధ పరిశ్రమల రంగంలో కీలకంగా భావించే నాణ్యత పరమైన అంశాలు ఔషధ నియంత్రణ, మెడికల్ కెమిస్ట్రీ, క్లీనికల్ ట్రయల్స్, ఔషధ ఫార్ముల అభివృద్ధి, ఔషధాల ప్యాకింగ్ మరియు లేబిలింగ్, ఫార్మశీ నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ అనుగుణంగా అధునాతన ప్రయోగశాలలతో పాటు ఉద్యోగ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# ఆధార్ సంఖ్య మార్చడం కుదరదు




దిల్లీ: వ్యక్తులకు కేటాయించిన ఆధార్ సంఖ్యను మార్చివేసి మరో సంఖ్యను కేటాయించడం సాధ్యం కాదని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) దిల్లీ హైకోర్టుకు తెలిపింది. ఇలాంటివి కనుక ఒక్కసారి అనుమతిస్తే వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లు మాదిరిగా తమకు నచ్చిన ఫ్యాన్సీ నంబర్ల కోసం ప్రతి ఒక్కరి నుంచి అభ్యర్థనలు వెల్లువెత్తే అవకాశం ఉందని పేర్కొంది. ఓ వ్యాపారి తనకు కేటాయించిన ఆధార్ సంఖ్యను మార్చాలని కోరుతూ దిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన ఆధార్ గుర్తుతెలియని విదేశీ సంస్థలకు అనుసంధానమై ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ రేఖా పల్లి విచారణకు చేపట్టారు. ఉడాయ్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ...ప్రతి ఆధార్ కార్డుదారు అందించిన సమాచారానికి పూర్తి భద్రత ఉంటుందన్నారు.

## తిరుమల ఘాట్ వద్ద ప్రమాదం.. ఒకరి మృతి

తిరుమల : చిత్తూరు జిల్లా తిరుమల మొదటి కనుమదారిలో ప్రమాదం చోటుచేసుకుంది. తిరుమల శ్రీవారిని దర్శించుకొని వస్తుండగా కారు ప్రమాదానికి గురైంది. తిరుపతి చేరుకొనేందుకు మరో మూడు కి.మీల దూరంలో ఉండగా జరిగిన ఈ దుర్ఘటనలో శివలింగం అనే వ్యక్తి మృతిచెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం. కారు అదుపు తప్పి రైలింగ్‌ని ఢీకొట్టడంతోనే ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారు మెదక్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు.

# నేడే 'నీట్'..
## నిబంధనలు మర్చిపోవద్దు!




దిల్లీ: వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్) ఆదివారం (సెప్టెంబర్ 12) జరగనుంది. దేశ వ్యాప్తంగా సుమారు 16లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. 202 పట్టణాల్లో 3,842 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పెన్నూ పేపరు విధానంలో నిర్వహించే ఈ పరీక్ష రేపు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరగనుంది. మధ్యాహ్నం 1.30గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని అధికారులు తెలిపారు.

తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు లక్ష మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయనున్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని తొమ్మిది పట్టణాల్లో 151 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. తెలంగాణలో 7 పట్టణాల్లో 112 కేంద్రాల్లో పరక్షకు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలోకి అడ్మిట్ కార్డు, ఫొటో, గుర్తింపు కార్డు మాత్రమే అనుమతించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) స్పష్టంచేసింది. మాస్కు తప్పనిసరని, చిన్న శానిటైజర్ బాటిల్‌ను కూడా అనుమతిస్తామని తెలిపింది. హిందీ, ఆంగ్లంతో పాటు మొత్తం 11 ప్రాంతీయ భాషల్లో ఈ పరీక్ష జరగనుంది. కరోనా నేపథ్యంలో అభ్యర్థులకు థర్మల్ స్క్రీనింగ్ కూడా చేయనున్నారు.

పరీక్ష రాసే విద్యార్థులకు ప్రత్యేక డ్రెస్‌కోడ్ ఎన్టీయే ప్రకటించింది. అబ్బాయిలు పొడుగు చేతుల చొక్కాలు, షూ ధరించరాదని షరతు విధించింది. ఇక అమ్మాయిలైతే చెవిపోగులు, గొలుసులు వంటి ఆభరణాలు పెట్టుకోరాదని ఆదేశించింది.


**ఈ నిబంధనలు మరచిపోవద్దు..**

నీట్ పరీక్ష రాసే విద్యార్థులు లేత రంగు దుస్తులు మాత్రమే ధరించాలి. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా పొడుగు చేతులుండే డ్రెస్‌లు వేసుకోవద్దు. ఒకవేళ మతపరమైన సంప్రదాయం ప్రకారం అలాంటి దుస్తులు వేసుకోవాల్సి వస్తే.. అలాంటి వారు మధ్యాహ్నం 12.30 గంటలకు పరీక్ష కేంద్రానికి రావాలి.

అభ్యర్థులు బూట్లు వేసుకుని వస్తే పరీక్ష హాలులోకి అనుమతించరు. స్లిప్పర్లు, తక్కువ హీల్ ఉండే సాండిల్స్ మాత్రమే వేసుకుని రావాలి.

వ్యాలెట్, పౌచ్, గాగుల్స్, టోపీలు, హ్యాండ్ బ్యాగులు వంటివి తీసుకురావొద్దు. పెన్సిల్‌బాక్సు, కాలిక్యులేటర్, పెన్ను, స్కేల్, రైటింగ్ ప్యాడ్ వంటివి కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు. మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్‌ఫోన్స్, హెల్త్ బ్యాండ్, వాచ్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా తమ వెంట తీసుకురావొద్దు.అమ్మాయిలు చెవిపోగులు, చైన్లు, ముక్కు పుడక, నెక్లెస్, బ్రాస్‌లెట్ వంటి ఆభరణాలు, అబ్బాయిలు చైన్లు, బ్రాస్‌లెట్లు వేసుకోవద్దు. అభ్యర్థులు తమ వెంట ఎలాంటి ఆహార పదార్థాలు, వాటర్ బాటిళ్లు కూడా తీసుకురావొద్దు.

# రోహిత్-రాహుల్‌ల బ్యాటింగ్ మర్చిపోలేనిది : సెహ్వాగ్




న్యూఢిల్లీ : ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో టీమ్‌ఇండియా ఓపెనర్లు రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్ అద్భుతంగా ఆడారని, వారి బ్యాటింగ్ మర్చిపోలేనిదని మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ కొనియాడాడు. తాజాగా ఓ క్రీడా ఛానెల్‌తో మాట్లాడిన డాషింగ్ బ్యాట్స్‌మన్ వీరిద్దరి బ్యాటింగ్‌పై తన అభిప్రాయాలు పంచుకున్నాడు. రోహిత్, రాహుల్ రాణించపోతే ఆయా టెస్టుల్లో టీమ్‌ఇండియా త్వరగా ఔటయ్యేదని పేర్కొన్నాడు.

'ఈ సిరీస్‌లో రోహిత్, రాహుల్ చేసిన ఓపెనింగ్ భాగస్వామ్యం మర్చిపోలేనిది. వాళ్లిద్దరూ సరైన భాగస్వామ్యాలు నెలకొల్పకపోతే తరచూ విఫలమౌతున్న మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ త్వరగా క్రీజులోకి వచ్చేవారు. దాంతో టీమ్‌ఇండియా మరింత ముందుగానే ఆలౌటయ్యేది. వారిద్దరూ 30-40 ఓవర్లు బ్యాటింగ్ చేసి జట్టును మెరుగైనస్థితిలో నిలుపుతుండే. కొన్ని సందర్భాల్లో వాళ్లు ఔటయ్యాక జట్టు తక్కువ స్కోర్లకే పరిమితమయ్యేది' అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కాగా, ఈ సిరీస్‌లో ఓపెనర్లిద్దరూ రెండు అర్ధశతక భాగస్వామ్యాలు నెలకొల్పడమే కాకుండా ఒక శతక భాగస్వామ్యం సైతం నిర్మించారు. మరోవైపు లార్డ్స్‌లో రాహుల్ (129) సెంచరీ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించగా ఓవల్‌లో రోహిత్ (127) రెండో ఇన్నింగ్స్‌లో శతకం బాది టీమ్‌ఇండియా విజయానికి బాటలు వేశాడు.

ఈ నేపథ్యంలోనే భారత్ ఈ రెండు మ్యాచ్‌ల్లో విజయం సాధించి 2-1తేడాతో ఆధిక్యంలో నిలిచింది. అయితే, కరోనా కేసుల కారణంగా ఐదో టెస్టు రద్దు కావడంతో సిరీస్ ఫలితంపై ఎలాంటి స్పష్టత రాలేదు.

# కీలక ప్రకటన.. త్వరలోనే కొత్త లీగ్ ఆరంభం!



ఢిల్లీ : బీజేపీ ఎంపీ, టీమిండియా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ కీలక ప్రకటన చేశారు. త్వరలోనే తూర్పు ఢిల్లీ క్రికెట్ లీగ్‌ను ఆరంభించనున్నట్లు వెల్లడించారు. సకల సౌకర్యాలతో తీర్చిదిద్దిన యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ టోర్నీ నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. ఈ విషయాన్ని ట్విటర్ వేదికగా శుక్రవారం ప్రకటించారు. కాగా టీమిండియా స్టార్ క్రికెటర్‌గా, ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విజయవంతమైన ఆటగాడిగా(కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ జట్ల మాజీ కెప్టెన్) పేరొందిన గౌతం గంభీర్ ప్రస్తుతం తూర్పు ఢిల్లీ ఎంపీగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తన నియోజకవర్గంలోని యమున స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేసిన గంభీర్.. దీనిని ప్రపంచస్థాయి మైదానంగా తీర్చిదిద్దామని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తూర్పు ఢిల్లీ పరిధిలోని 10 అసెంబ్లీ స్థానాల నుంచి జట్లను ఎంపిక చేసి.. ఈస్ట్ ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కాగా నవంబరు రెండో వారంలో ఈ టోర్నీని ప్రారంభించనున్నట్లు సమాచారం. 17-36 ఏళ్ల మధ్య వయస్కులైన క్రికెటర్లు ఇందులో పాల్గొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

అత్యాధునికంగా యమున స్పోర్ట్స్ కాంప్లెక్స్ రంజీ ట్రోఫీ నిర్వహణ స్థాయికి తగ్గట్లు యమున స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను తీర్చిదిద్దారు. రెండు డ్రెస్సింగ్‌రూంలు, హైమాస్ట్ లైట్స్, ఆరు పిచ్‌లు, ప్రాక్టీసు? పిచ్‌లు, డిజిటల్ స్కోరు బోర్డు డిస్‌ప్లే, కానపీ, జాగింగ్ ట్రాక్ ఉన్నాయి. ఈ ప్రాజెక్టుకు సుమారు 9 కోట్ల 25 లక్షలు ఖర్చు అయినట్లు సమాచారం. క్రికెట్‌తో పాటు ఆర్చరీ కోసం కూడా దీనిని వినియోగించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఢిల్లీని ముంచెత్తిన వాన....

## ఎయిర్‌పోర్టులోకి వరదనీరు



దిల్లీ: దేశ రాజధాని దిల్లీ వాసులను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. శనివారం తెల్లవారు జామున మరోసారి కుండపోత వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులు నదులను తలపిస్తున్నాయి. పలు చోట్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కారణంగా దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా వరదనీరు చేరింది. రన్‌వే, టర్మినల్ 3 ప్రాంతాల్లో నీరు నిలిచింది. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పలు విమానాలను దారిమళ్లించారు. ఎయిర్‌పోర్టులో నీటిని తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

దిల్లీలో శుక్రవారం ఉదయం నుంచే జల్లులు మొదలయ్యాయి. ఈ తెల్లవారుజామున చాలా ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఏకధాటిగా కురిసిన వానకు లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. పలు చోట్ల రహదారులపైకి భారీగా వర్షపు నీరు చేరింది. అండర్‌పాస్ వంతెనల వద్ద నీరు నిలవడంతో ఆ మార్గాల్లో రాకపోకలు నిలిపివేశారు. వర్షం కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రానున్న 12 గంటల్లో దిల్లీ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాల కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ అంచనా వేసింది. రాజధానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.గత కొద్ది రోజులుగా దిల్లీని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో కుంభవృష్టి కురుస్తోంది. వర్షాకాలంలో దిల్లీలో ఈ స్థాయిలో కుండపోత కురవడం 46ఏళ్లలో ఇదే తొలిసారి అని అధికారులు చెబుతున్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com